PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 11 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం దిశగా సాగుతున్నాం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా సాగుతున్నామని కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) సనోజ్ కుమార్ ఝూ తెలిపారు. గత 2 నెలల్లో కోల్ ఇండియా ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని నేపథ్యంలో.. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ 59వ వ్యవస్థాపక దినోత్సవంలో సనోజ్ ఇలా పేర్కొనడం గమనార్హం. వర్షాల వల్లే గత 2 నెలల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరలేదని వివరించారు. విద్యుదుత్పత్తి యూనిట్ల నుంచి బొగ్గుకు గిరాకీ తగ్గిందన్నారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# ఢిల్లీలో భారీ పేలుడు

- ఎర్రకోట సమీపంలో పేలిన కారు
- 9 మంది మృతి 24 మందికి గాయాలు
- ముగ్గురు విషమం.. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం
- ఛిద్రమైన శరీరభాగాలతో ఘటనాస్థలి వద్ద భీతావహ దృశ్యాలు
- పేలుడు ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న పలు వాహనాలు, దుకాణాలు
- పేలుడు సమయంలో కారులో ఉన్న ముగ్గురి మృతి
- ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా
- ఘటనాస్థలికి హోం మంత్రి షా
- స్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- ఉగ్రకుట్ర కోణంలోనూ ఎన్ఐఏ దర్యాప్తు
- కారు కదలికలపై వివరాల కోసం సీసీటీవీ కెమెరాల జల్లెడ



న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ.. భారీ పేలుడుతో దద్దరిల్లింది! దేశంలోని అత్యంత హై ప్రొఫైల్ ప్రాంతాల్లో ఒకటి.. పంద్రాగస్టునాడు దేశ ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించే ఎర్రకోటకు సమీపంలో మెట్రోస్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం దాదాపు 7 గంటల సమయంలో కారు పేలి 9 మంది మరణించగా.. 24 మంది తీవ్రంగా గాయపడ్డారు! క్షతగాత్రులను హుటాహుటిన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని.. గాయపడ్డవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఢిల్లీకి కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణాలోని ఫరీదాబాద్‌లో 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలను పట్టుకున్న రోజునే.. అదీ హరియాణా రిజిస్ట్రేషన్ నంబర్‌తో ఉన్న కారులో పేలుడు జరగడంతో.. దీని వెనుక ఉగ్రకుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు, ఇతర కేంద్ర సంస్థల సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. పేలుడు ?తీవ్రతకు ఘటనాస్థలి వద్ద భీతావహ దృశ్యాలు - మిగతా6లో



# స్పీకర్‌పై ధిక్కార చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యేల విచారణలో ఉద్దేశపూర్వకంగానే తాత్సారం
- సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అత్యవసరంగా విచారించాలన్న విజ్ఞప్తిని నిరాకరించిన ధర్మాసనం

న్యూఢిల్లీ

తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంలో స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తున్నారని, స్పీకర్‌పై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో ఈ ఏడాది జూలై 31న సీజేఐ ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ కార్యాలయం అమలు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్, కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్ తదితరులు సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సుప్రీం ఆదేశాల అమలులో జాప్యం చేసినందుకు స్పీకర్‌పై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని ధిక్కార పిటిషన్‌లో కోరారు. అలాగే, సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ అమలు చేయనందుకు ఆ 10మంది ఎమ్మెల్యేలను సుప్రీంకోర్టే అనర్హులుగా ప్రకటించాలని మరో రిట్ - మిగతా2లో



# కవి రేడు అందెశ్రీ అస్తమయం

### వేకువజామున అస్వస్థతతో మృతి

### ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రముఖుల దిగ్భ్రాంతి

### ఘట్‌కేసర్‌లో నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్

యువతను ఉర్రూతలూగించిన ఉద్యమ గొంతుక మూగబోయింది. పల్లె పదం విశ్రమించింది. పామరుడి పదమే ఉద్యమ గీతికై, అందరి నోట పాటైన కవిరేడు దివికేగారు. 'జయ జయహే తెలంగాణ... జననీ జయ కేతనం...' అంటూ రాష్ట్రానికి అధికారిక గీతం అందించిన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఇకలేరు. బడుగుజీవుల వేదనాభరిత జీవిత గాథలను ఎలుగెత్తి చాటిన ఆయన గొంతు మూగబోయింది. సామాజిక దురాచారాలపై అక్షరాలను సంధించడానికి బడికే - మిగతా2లో

# ఎవరి ధీమా వారిదే

- జూబ్లీహిల్స్‌లో గెలుపు తమదంటే తమదంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
- గట్టి పోటీ ఇస్తామంటున్న బీజేపీ
- పార్టీ యంత్రాంగాన్నంతా నియోజకవర్గంలో మోహరించిన అధికార, ప్రతిపక్షాలు
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్
- వారం రోజులుగా ప్రచారంలోనే మంత్రులు
- ముస్లింలు, బీసీ, ఎస్సీ, సెటిలర్లలో మెజార్టీ తమ వైపేనంటున్న కాంగ్రెస నేతలు
- భారీ మెజారిటీతో గెలుస్తామని ధీమా
- సిటింగ్ సీటు మళ్లీ తమదేనన్న బీఆర్ఎస్
- ఉధృతంగా కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారం
- ప్రభుత్వ వైఫల్యాలే గెలిపిస్తాయన్న ఆశాభావం




హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. పోటీలో ఉన్న మూడు ప్రధాన పార్టీలకూ ప్రతిష్ఠాత్మకంగా మారింది. దీంతో గత కొద్దిరోజులుగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల యంత్రాంగాలు మొత్తం ఈ నియోజకవర్గంలోనే మోహరించి ప్రచారం చేశాయి. రాజకీయంగా, ఆర్థికంగా తమ శక్తియుక్తులన్నీ ఖర్చు చేసి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేశాయి. ఇప్పుడిక ఓటర్ల వంతు వచ్చింది. మంగళవారం జరగనున్న పోలింగ్‌లో ప్రధాన పార్టీలు, ఆ పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల భవితవ్యాన్ని వారు తేల్చనున్నారు. అయితే ఇన్ని రోజులుగా నిర్వహించిన ప్రచారం.. - మిగతా2లో

# బూటు విసిరినట్లు వీడియో సృష్టించారు



- ఏఐతో హాని గురించి తెలుసు
- న్యాయవ్యవస్థలో వాడుకపై వాదనలు వింటాం: సీజేఐ
- న్యాయవ్యవస్థలో వాడే ఏఐలో డేటా నిష్పక్షపాతంగా ఉండాలి
- దానిలో భాగస్వాములైనవారికి జవాబుదారీతనం నిర్ణయించాలి



# బిహార్లో నేడే తుది పోరు

- 122 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్
- 3.7 కోట్ల మంది ఓటర్ల చేతిలో 1,302 మంది అభ్యర్థుల భవిత
- 1.75 కోట్ల మంది మహిళా ఓటర్లు
- నవయువ ఓటర్లు 7.69 లక్షలు
- బరిలో పలువురు మంత్రులు
- ఈ నెల 14న ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి



# భారీ ఉగ్రకుట్ర భగ్నం

- వైద్యుల ముసుగులో విధ్వంస రచన
- వైట్‌కాలర్ ఉగ్రనెట్‌వర్క్ గుట్టురట్టు
- ఒకే చోట 2,913 కేజీల పేలుడు పదార్థాలు స్వాధీనం
- ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మంది అరెస్ట్
- వైద్యరంగంలోని వ్యక్తులపైనా ఉగ్రభావజాలాన్ని రుద్దుతున్న ముష్కరులు
- నిషేధిత జైషే మొహమ్మద్, అన్సార్ ఘజ్‌వాత్–ఉల్–హింద్ ఉగ్రసంస్థలతో సంబంధాలు
- మూడు రాష్ట్రాల ఉగ్రమాడ్యూల్‌ను ఛేదించిన పోలీసుల బృందం

6

# చంద్ర పుల్లారెడ్డి ఆశయాలను సాధిస్తాం

**గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్10:** గట్టుపల్. మండలంలోని. అమరవీరుల ఆశయాలని కొనసాగిస్తాం నవంబర్ 9 1984 న ప్రతిఘటన ఉద్యమ నాయకు కు డు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అమరత్వం పొందిన రోజు ఈరోజును పురస్కరించుకొని గట్టుప్పల్ మండలం సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చండూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగింది ఈ సభకు కామ్రేడ్ కొండే సత్యనారాయణ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కోమటిరెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో నవంబర్ నెలకు ఎంతో ఎంతో చరిత్ర ఉందన్నారు శ్రీకాకుళ రైతాంగ పోరాటంలో సాయుధ పోరాటం ప్రారంభమైన నెల విప్లవోద్యమ అగ్ర శని నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సత్యనారాయణ సింగ్ చారు మంజుదార్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెళ్ళ నాగిరెడ్డి కొల్ల వెంకయ్య కామ్రేడ్ విక్రమ్ సార్ అమృతం పొందారు ఈనెల ఈ నెలలో అందుకే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల అమ్మ వర్ధంతి సభలో జరపడం పిలుపు ఇచ్చింది అందులో భాగమే గట్టుప్పల్ వర్ధంతి సభ ఈ సభ ఈ సభల ద్వారా విప్లవ శ్రేణు లు ప్రజలు విప్లవోద్యమాన నిర్మాణంలో అసువులు వాసిన అమరుల త్యాగాల స్ఫూర్తిని



తీసుకోవాలన్నారు దోపిడీ పీడల నుండి విముక్తి పొందడాన్ని ప్రజలను ప్రతిఘటన ఉద్యమంలో నిర్మూలించాలని అప్పుడే అమరవీరులకు నిజమైన నివాళిలో అర్పించిన వరం అన్నారు అవుతామని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ చండూర్ డివిజన్ కార్యదర్శి వల్లూరు మల్లేష్ నాయకులు గడ్డం నరసింహ మాడుగుల దాసు బాల యాదయ్య కాసు యాదయ్య సిల్వర్ వెంకటేశం పెద్ద గాని చంద్రయ్య సీనియర్ నాయకులు సత్తయ్య రామచంద్రం తదితరులు పాల్గొన్నారు ఇట్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చండూర్ డివిజన్ కార్యదర్శి వల్లూరు మల్లేష్

# యాంటీ ర్యాగింగ్ పై ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీస్

**నల్గొండ నవంబర్ 10 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణ కేంద్రంలో మెడికల్ కాలేజ్‌లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో జిల్లా యస్పి మాట్లాడుతూ, "ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి" అని, తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మేల్కొనాలని, సీనియర్లు, జూనియర్లు అని బేదం వీడనాడుతూ, "నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు" అనే విషయం మరచిపోవద్దు" అని అన్నారు. తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమానపరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్థాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని, ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని చెప్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ "ర్యాగింగ్ అనే భూతాన్ని కళాశాల నుండి తరిమేయాలని" సూచించారు. ఎంతో కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకొని ర్యాగింగ్ అనే క్షణిక పాశవిక ఆనందానికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధపడతారో కూడా గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుచి కోసం కాకుండా ఆరోగ్యం కోసం ఆహారం తీసుకోవాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10:** నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలోని చిలప్చెడ్ మండలం కేంద్రమైన హై స్కూల్ ప్రాంగణంలో ఈరోజు పోషణమాసఉత్సవం మరియు బాల వివాహ నిషేధ చట్టం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రతి వ్యక్తి రుచి కోసం కాకుండా ఆరోగ్యం కోసం అన్ని రకాల ఆహార పదార్థాలు తినాలని ముఖ్యంగా స్థానికంగా దొరికే ఆకుకూరలని తిని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఆడపిల్లను చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని, చదువులు చదివించి వారికి ఉద్యోగాలు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేస్తే రాబోయే కాలంలో మంచి ఆరోగ్యవంతమైన సమాజానికి తయారు చేసుకోవచ్చు అని ఆమె తెలిపారు.ఈసందర్భంగా ఇక్కడ ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్స్ ను అన్నింటిని చూసి అభినందించారు. అనంతరం పోషణ అభియాన్ కార్యక్రమంలో ఉత్తమ,అంగన్వాడి టీచర్లకు ఆశా , ఏపీఎం, సిఏ,సీసీ,



పంచాయతీ కార్యదర్శికి , ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, పారిశుద్ధ్య కార్మికులకు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డి డబ్ల్యూ హేమ భార్గవి మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని దీనికోసం ప్రతి ఒక్కరి సహాయ సహకారలు ఉండాలని కోరారు. అనంతరము గర్భిణీలకు సామూహిక



శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి చిలప్చెడ్ మండల ఐసిడిఎస్ సూపెర్వైజర్ సంతోషిమాత ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏపిఎం,వైద్యాధికారి, ఎస్సై సునీతా మరియు పంచాయతీ కార్యదర్శులు సీఏ లు సీసీలు ఆశాలు అంగన్వాడి టీచర్లు ఐసీపీస్ సిబ్బంది సిబ్బంది, షి టీమ్, సఖి టీం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ఘనంగా టీ ఆర్ ఎస్ ( డి) పార్టీ ఆవిర్భావ దినోత్సవం








టీఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈరోజు కేక్ కట్ చేయడం జరిగింది. టిఆర్ఎస్ ( డి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూణేమ్ సీతక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. టీఆర్ఎస్ (డి) పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పడినదని తెలంగాణ సబ్బండ వర్గాల అభివృద్ధి ముఖ్య ఉద్దేశంగా అనేక కష్టనష్టాల మధ్య ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఏర్పడిన పార్టీ టిఆర్ఎస్ ( డి) పార్టీ.సామాజిక తెలంగాణ కోసం ఏర్పడిన పార్టీ. బహుజన వాదాన్ని బలపరచడానికి ఏర్పడిన పార్టీ. రైతుల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ. మహిళల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఏర్పడిన పార్టీ. కార్మికుల కర్షకుల శ్రేయస్సు కోసం ఏర్పడినటువంటి పార్టీ. ఉచిత విద్య కోసం ఉచిత ఆరోగ్య రక్షణ కోసం ఉపాధి కల్పన కోసం గృహ కల్పన కోసం అమ్మ దీవెన జయశంకర్ క్యాంటీన్ పోడు భూములకు శాశ్వత పరిష్కారం నీటిపారుదల ప్రాజెక్టులకు శాశ్వత పరిష్కారం మహిళా సంక్షేమం మహిళా సంఘాలు పెళ్లి కానుక, ఉచిత రేషన్ కార్డ్ స్కీమ్స్ ప్రమాద బీమా వృద్ధులకు,%శ్రీ% వికలాంగులకు వితంతువులకు 6000 తో కూడిన పెన్షన్స్ సౌకర్యం నిరుద్యోగులకు 4వేలతో కూడిన నిరుద్యోగ భృతి మహిళలకు ప్రతినెల 3500 పంపిణీ, ఉచిత కరెంట్ ఆటో డ్రైవర్లకు ప్రతి నెల 15 వేల రూపాయలు ఫ్రీ బస్ ఎక్స్ప్రెస్ లకే కాకుండా అన్ని బస్సులకు వర్తింపజేయడం రైతులకు 3 లక్షల వరకు రుణమాఫీ చేయడం రైతుబంధు ఎకరాకు 20000 ఇవ్వడం వంటి అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందివ్వడానికి ఏర్పడిన పార్టీ టిఆర్ఎస్ ( డి) పార్టీ అని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూణేమ్ సీతక్క.రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు.పాల్వంచ మండల అధ్యక్షులు మర్మం కృష్ణ.పాల్వంచ మండల మహిళ అధ్యక్షురాలు మర్మం పార్వతి.భద్రాచలం మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా హేమలత.రాష్ట్ర కమిటీ సభ్యులు కొమరం సత్యవతి.దుమ్ముగూడెం మండల అధ్యక్షురాలు తుష్టి లక్ష్మి.మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా కుమారి.కొత్తగూడెం మండల యువజన విభాగం అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కె ఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదిన వేడుకలు

జన్మదినం సందర్భంగా చెరువుగట్టులో
అన్నదాన కార్యక్రమం నిర్వహించిన
కర్నె రవిచరణ్ వీరాభిమానులు




**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుమారుడు కె.ఆర్.సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ లో కె.ఆర్.సి ఫౌండేషన్ సభ్యులు బిఆర్ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కర్నె రవి చరణ్ వీరాభిమానులు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వీ నాయకులు బంగారు వెంకటేష్,బిఆర్ఎస్వీ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయం దగ్గర ఎంతో మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్, బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండలం నాయకులు ఉప్పు కృష్ణ, బిఆర్ఎస్ నారాయణపురం మండలం నాయకులు రవి శంకర్,గంగాదేవి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతి పట్ల నివాళులు అర్పిస్తూనా జడ్పిహెచ్ఎస్ వెల్మకన్నె విద్యార్థులు




**గట్టుప్పల్ ప్రభాత సూర్య 10:**గట్టుపల్ మండలం లో వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్.బి రాములు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత అయిన అందెశ్రీ మరణ వార్త విని ఎంతో విచారించాను. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు, సాహిత్యం పోషించిన పాత్ర చిరస్మరణీయం. సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఒక గొప్ప రచయితగా ఎదిగిన ఆయన జీవన ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఒక గొప్ప రచయితను కోల్పోవడం తెలుగు సాహిత్య. చేకూరాలని ఆయన.చెప్పారు ఈ కార్యక్రమంలో.నిమ్మల లింగయ్య అద్దంకి దేవదాస్. దేవరకొండ.వాచస్పతి మల్లయ్య. మల్లేష్. జబూనిస్సా బేగం పరమేష్ తదిపర్లు పాల్గొన్నారు

## పత్తి ఎకరాకు 7క్వింటాళ్ళ పరిమితి ఎత్తేయాలి

కిసాన్ కపాస్ అప్ ను రద్దు చేయాలి
పత్తిపై సీసీఐ ఆంక్షలు ఎత్తివేయాలి
రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10 :** పత్తికి ఎకరాకు 7క్వింటాళ్ళ పరిమితిని ఎత్తేయాలని,కిసాన్ కపాస్ అప్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.నేడు సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన రైతు సంగం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయనకిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్తో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. తేమ శాతం 8-12 శాతం పెట్టడం, వర్షాలతో తేమ శాతం పెరగటంతో సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ము కునే పరిస్థితి రైతులకు లేదన్నారు. ఎలాంటి పరిమితి లేకుండా రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి సర్కారు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఇలాంటి నిబంధనలు వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని ఎత్తివేసి, దేశంలోని 50 లక్షల మంది పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం నిలువునా ముంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంగం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, ఉపాధ్యక్షులు యన్ శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, యాదవ రెడ్డి మరియు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవా

కార్మిక చట్టాలు మారకముందే యాజమాన్యాల బరితెగింపు
రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తూ కార్మికుల తొలగింపు
బిస్లరీలో యూనియన్ పెట్టకున్నారని ఉద్యోగం తీసివేశారు
మైక్రోబాక్స్ కంపెనీలో 13 మంది తొలగింపు
సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10:** యూనియన్ పెట్టుకున్నారనే కక్షతో కార్మికులను విధుల్లో నుంచి బిస్లరీ కంపెనీ యాజమాన్యం తొలగించిందని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. బిస్లరీ, మైక్రో బాక్స్ కంపెనీలలోకార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పెట్టకుంటే కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించడానికి నిరసిస్తూ,సోమవారం సీఐటీయూ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మికులు చట్టబద్దంగా యూనియన్ పెట్టుకుంటే రాజ్యాంగ బద్ధమైన హక్కును సహించకుండా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో యూనియన్ పెట్టుకున్నారనే సాకుతో ఐదు మంది యూనియన్ నాయకులను ఉద్యోగం నుంచి తొలగించారు. అదే విధంగా కొండాపూర్ మండలంలో మైక్రోబాక్స్ అనే కంపెనీలో సీఐటీయూ యూనియన్ పెట్టకున్నారని 13 మంది కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. దీనిపై లేబర్ అధికారులకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. చట్టాలు అమలు చేయకపోతే చట్టాన్ని రక్షించాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంటుందో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక కంపెనీలలో వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా యూబీ నైజాం బీరు కంపెనీ ఉత్పత్తి ఆపివేశారు,ఎవరి అనుమతి తీసుకుని ఉత్పత్తి ఆపివేశారని ప్రశ్నించారు. మీకు కార్మిక చట్టాలు వర్తించవా,ఉత్పత్తి ఆపివేయడం వల్ల 200 మంది కాంట్రాక్టు కార్మికుల ఉపాధి కోల్పోయారని తెలిపారు. బీరు ఇండస్ట్రీలో కోట్ల రూపాయల లాభాలు సంపాధించే మీరు కాంట్రాక్టు కార్మికులు మీకు భారమయ్యారా అంటూ ప్రశ్నించారు. ఇవాలా కాంట్రాక్టు కార్మికులు లేకుండానే ఉత్పత్తి చేశారా అన్నారు. ఆర్చ్ ఫార్మాలో అనే కంపెనీలో దాదాపు 11 నెలల నుంచి వేతనాలు యాజమాన్యం ఇవ్వడం లేదని, ఒకనెల పనిచేస్తే మరుసటి నెల వేతనం ఇవ్వాలి కదా అన్నారు. వేతనాలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నా ఇంత దారుణంగా నగ్నంగా కార్మిక చట్టాల ఉల్లంఘన ఈ సంగారెడ్డి జిల్లాలో జరిగితే ఇక్కడ ఉండే లేబర్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వేతనాలు ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కమీషనర్, జేసీఎల్, డీసీఎల్ , కార్మికశాఖ మంత్రి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడీ 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఇంకా అది పూర్తిగా అమలులోకి రాలేదని, ఈ చట్టాలు ఉండగానే ఇంతఘోరమైన పరిస్థితి ఉంటే రేపు ఈ చట్టాలు రద్దయిపోతే ఈ కార్మికులు బానిసలుగా మారాల్సిన పరిస్థితేనా అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్దంగా యూనియన్ పెట్టుకునే హక్కును కూడా యాజమాన్యాలు సహించే పరిస్థితి లేదు. ఈ అప్రజాస్వామిక వైఖరి విడనాడాలి,తొలగించిన కార్మికులను వెంటనే బిస్లరీ యాజమాన్యం, మైక్రోబాక్స్ యాజమాన్యం వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్చ్ ఫార్మా కంపెనీ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. అనేక పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్న యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సిగాచి పరిశ్రమలో 54 మంది చనిపోయారు,కోటి రూపాయల నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు ఇప్పటి వరకు కోటి కాదు గదా అరకోటి ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. వారందరు కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయి దిక్కుల్లేని పక్షుల్లాగా మారారన్నారు. ఈ ప్రభుత్వాలు ఇట్ల వ్యవహరిస్తున్నాయని, కార్మికుల శ్రమ అంటే విలువ లేదా,పెట్టుబడిదారులకు రెడ్ శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాల్ని కట్టడి చేయడంలో ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ముందుకు రాకపోతే సీఐటీయూ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మిలిటెంట్ గా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, సూచించారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.మల్లిఖార్జున్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, జి.సాయిలు, జిల్లా కోశాధికారి కే. రాజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్, ప్రవీణ్, పాండురంగారెడ్డి, బాగారెడ్డి, నాగేశ్వర్ రావు, మైపాల్ యాదగిరి, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఎ.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి బియ్యం అందజేసిన చేసిన

మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్
పిటిఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమావత్ వెంకటేష్ లక్ష్మి దంపతుల ప్రధమ కుమార్తె శాంతి వివాహానికి వెంకంభావి తండా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ శోభ దంపతులు, పి.టి.ఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ ఒక క్వింటల్ బియ్యం వివాహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు, కరెంటోత్ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి మృతి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10 :**షుగర్ వ్యాధితో బాధపడుతూ మనస్థాపానికి గురై ఓ వ్యక్తి చెట్టుకు ఊరేసుకుని మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హత్నూర ఎస్. ఐ. శ్రీధర్ రెడ్డి, తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు గ్రామానికి చెందిన అంతి రెడ్డి వయసు (74 ) వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి గత కొన్ని రోజుల నుండి షుగర్ వ్యాధితో బాధపడుతూ గతంలో పలుమార్లు ఇతను ఇంట్లో నుండి వెళ్లిపోయి.మళ్లీ తిరిగి ఇంటికి వచ్చేవాడు, యధావిధిగా శనివారం అంతిరెడ్డి ఇంట్లో నుండి వెళ్లిపోగా సోమవారం దౌల్తాబాద్ నుండి సంగారెడ్డి వైపు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన కాసాల గ్రామ శివారులో ఉన్న ఓ చెట్టుకు ఉరేసుకొని ఉండడంతో కొందరు పోలీసులకు సమాచారం అందించారు, దీంతో పోలీసులు వచ్చి శవాన్ని పరిశీలించి క్రిందికి దింపి అతని జేబులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు పోలీసులు ఫోన్ సమాచారం అందజేశారు. అతని కుమారుడు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని. శవాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించారు.

# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి





జిల్లాస్థాయి అండర్ -17 క్రీడల్లో తూప్రాన్
పేట ఎంజేపీటీ బాలుర పాఠశాలకు ఖోఖో లో ద్వితీయ,
క్రమశిక్షణలో ప్రథమ స్థానాలు...
ఎంజేపీటీ బాలుర పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్

**చౌటుప్పల్.నవంబర్ 10. ప్రభాత సూర్య :** పట్టుదల,శ్రద్ధ అనేది క్రీడల వల్ల అలవడుతాయని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలో రాణించాలని ఎం.జే.పీ.టీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా శామీర్ పేట బాయ్స్ పాఠశాలలో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన హైదరాబాద్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 -26 అండర్ -17 క్రీడోత్సవాలలో చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పాల్గొని ఖో ఖో లో ద్వితీయ స్థానం, క్రమశిక్షణ విభాగంలో ప్రథమ స్థానం లో విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. ఖోఖో లో విజయం సాధించిన విద్యార్థులలో 9వ తరగతి చెందిన టీ తేజ, ఎం శ్రీనివాస్, జి శివ, బి సోమేశ్వర్, బి ప్రవీణ్, కే కార్తీక్, ఎం సురేష్, సి నవీన్, బి రామ్ చరణ్ లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందించారు. విద్యార్థులను క్రీడలో తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, వెంకటేష్ లను, విద్యార్థులను రంగారెడ్డి జిల్లా ఆర్ సి ఓ బి రాజేష్ హైదరాబాద్ జిల్లా డి సి ఓ కే వెంకట్రావు, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏటిపి షబానా బేగం, పాఠశాల, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలుదాం

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ
కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి...

సంస్థాన్ నారాయణపుర, నవంబర్ 10( ప్రభాత సూర్య) యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మంచాల సైదులు అధ్యక్షతన సీపీఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ప్రజా సమస్యలపై పోరాటపటిమను కొనసాగిస్తూ అనేక దశలలో ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాలను, అపయజాలను వీరుల త్యాగాలను, వారు నెరవేర్చిన ఆశయాలను నెమరు వేసుకుంటూ అమరుల త్యాగాల పునాదుల మీద పునీతమైన ఈ ఎర్ర జెండా నీడన తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ ఎర్రజెండేనని, నేడు సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలకు దిక్సూచి కమ్యూనిస్టులేనని తెలిపారు. మొన్నటికి మొన్న అగ్రరాజ్యమైన అమెరికా లో కమ్యూనిస్టు నాయకుడిని ఎన్నుకొని మేయర్ గా గెలిపించి నిలబెట్టారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కమ్యూనిస్టులు పరిపాలించే రోజులు అదే దగ్గరలో ఉన్నాయని పూర్వ వైభవాన్ని తెచ్చే దిశగా నేపాల్ కమ్యూనిస్టు పార్టీలు ఏ విధంగా అయితే ఏకమయ్యారో.. అదే విధంగా భారత దేశంలో కమ్యూనిస్టులు ఏకమైనట్లయితే తిరుగుండదని అన్నారు. ఈనెల 19న సిపిఐ 100 వసంతాల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం కు విచ్చేస్తున్న ప్రచార జాతకు అపూర్వ స్వాగతం పలికి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శులు కొప్పు సుధాకర్, కొర్ర శంకర్, గుండు నరసింహ, బద్దుల పెంటయ్య, నాను నాయక్, మోత్యా నాయక్, శ్రీను, మారగోని జంగయ్య, భీమనపల్లి గాలయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాప్రజావాణి కి 31దరఖాస్తులు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10:** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారు లకు సరైన సూచనలు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు వాటిని సంబంధిత శాఖలకు పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ శాఖల అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు

## గ్రామకంఠం భూమిని ఆక్రమించి గృహ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కలెక్టర్ కు వినతి



**నల్గొండ నవంబర్ 10 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి సందర్భంగా చండూరు మండలం నిర్మల గ్రామ రైతులు వినతి పత్రం అందజేసి పలు సమస్యలు వివరించారు. నేర్మెట నుండి లెంకలపల్లి వెళ్లే దారిలో బల్లెం స్వామి తండ్రి మారయ్య చండూరు మండలం లెంకలపల్లి రోడ్డును గ్రామ కంఠం ను భూమిని ఆక్రమించి గృహ నిర్మాణం చేయుటకు రోడ్డుపై పిల్లర్ గుంతలు తీసినారు ఇట్టి విషయం గ్రామ కార్యదర్శి కూడా తెలియపరచిన వారు పట్టించుకోవడం లేదు గతంలో ఈ రోడ్డు వెంట అక్రమ తొలగించుట కొరకు ఎంపీడీవో చండూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారికి తెలియజేసినాము వారు స్పందించకపోవడంతో అట్టి గృహ నిర్మాణం చేపడుతున్న నిర్మల నుండి లంకలపల్లి వెళ్లే రైతులకు మరియు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఆక్ర నిర్మాణాలను తొలగించి రైతులకు మరియు ప్రజలకు సౌకర్యం కల్పించాలని రైతులు,గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాజు, నందు, ధనయ్య, సోమనబోయిన అంజయ్య, దిలీపు యాదయ్య, మురళి, విటల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్


:నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 10:** సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరమని స్థానిక ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు,అన్నారు.అనారోగ్యం తో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని ఆమె అన్నారు,అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా,కౌడిపల్లి మండలం, చిలాప్ చేడ్ మండలాలకు చెందిన పలు గ్రామాలకు చెందిన వారికి మంజూరైన రెండు లక్షల పది వేల రూపాయల చెక్కులను సోమవారం లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి అందజేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు దుర్గా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జగ్గ అశోక్ రెడ్డి ,బెస్త లక్ష్మణ్ , ఎంసీ విఠల్ , శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి

కందుకూరి నాగమణి




**నల్గొండ నవంబర్ 10 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి సమస్యలపై వివరించారు కందుకూరి నాగమణి తండ్రి వీరయ్య గ్రామం ఆకారం మండలం శాలిగౌరారం మా తాతగారి వ్యవసాయ భూమిని వారసత్వంగా వస్తున్న మూడున్నర ఎకరాలు కలదు కందుకూరి చిన్న ముత్తయ్య, కందుకూరి పెద్ద ముత్తయ్య , చిన్న ముత్తయ్య కుమారుడు వీరయ్య, పెద్ద ముత్తయ్య కుమారులు నరసయ్య ఆకులయ్య కొండయ్య లు చిన్న ముత్తయ్య కి మూడున్నర ఎకరాలు భూమిని మా తండ్రికి ఇవ్వకుండా పెద్ద ముత్తయ్య కుమారులు మాపై దౌర్జన్యం చేస్తూ భౌతిక దాడులు చేస్తున్నారు, వారి వల్ల ప్రాణభయం ఉందని, వారసత్వంగా వస్తున్న భూమికి అందరికీ సమానత్వంగా ఉంటుందని ఈ విషయంపై పలుమార్లు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు కావున విషయంపై కలెక్టర్, మరియు ఉన్నతాధికారులు దృష్టి సారించి నా కుటుంబానికి రక్షణ, మరియు భూమిని ఇప్పించాలని కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం.

పెబ్బేరు 2వ ఎస్ఐ దివ్యారెడ్డి,



**పెబ్బేరు నవంబర్10 ప్రభాత సూర్య** అయ్యప్ప మండల దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని పెబ్బేరు పోలీసులు నిర్వహించారు. కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు పెబ్బేరు పోలీస్ వారి సౌజన్యంతో 2వ ఎస్ఐ దివ్యారెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ( బిక్ష ) కార్యక్రమం ఏర్పాటు చేశారు.అయ్యప్ప స్వాముల బిక్షానంతరం స్వాములకు తాంబూలం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా,నియమ,నిష్టలతో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అన్నదానం మహాదానమని ఆమె ఈ సందర్భంగా అన్నారు.అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే మహా పుణ్యకార్యాన్ని చేపట్టి స్వామి కృపకు పాత్రులు కావాలని పలువురికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అయ్యప్ప స్వాములు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వనం శాంతి కుమార్


**గట్టుప్పల్ ప్రభాత సూర్య నవంబర్10:**గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత మహాధర్నా కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలిపారు । "నవంబర్ 20న హైదరాబాదులో నిర్వహించబోయే చేనేత మహాధర్నా ద్వారా చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌ను బలంగా వినిపిస్తాం" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం లేని పరిస్థితి కొనసాగుతోందని, "చేనేత ఆకలి చావులు ఆగాలంటే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. కమిషనర్ కార్యాలయం ముందు జరగబోయే చేనేత మహాధర్నాను విజయవంతం చేయాలని చేనేత కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, మండల అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, నాయకులు ఏలే శివకుమార్, కర్నాటి యాదయ్య, చెరిపిల్లి సత్యనారాయణ, గడ్డం నరసింహ, మండల కిరణ్, కుకుడాల అశోక్, కుకుడాల స్వామి, కర్నాటి ప్రవీణ్, దోర్నాల నరసింహ, చెరుపల్లి గిరి, జెల్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిర్ పహాడ్ లో చిరుతపులు సంచారం

భయాందోళనలో గ్రామస్తులు
గాలింపు చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (ప్రభాత సూర్య)** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరుపహాడ్ గ్రామంలో తాండ దగ్గర గుట్టల్లో చిరుతపులులు సంచారం చేస్తున్నాయని తాండావాసులు ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు తెలియచేసిన పట్టించుకోలేదని తాండవాసులు తెలియజేశారు.. సోమవారం రోజు సడన్గా గుట్టల పైన చిరుతపులు దర్శనం ఇవ్వడంతో గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తులు మాత్రం బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉంటున్నామని అన్నారు. సోమవారం రోజు సాయంత్రం ఫారెస్ట్ అధికారులు తండాకు చేరుకొని పరిశీలిస్తున్నామని గ్రామస్తులకు తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఎవరు గ్రామస్తులు బయటకు రావద్దని ప్రజలకు విన్నపించారు. కమలుద్దిన్ ఫారెస్ట్ ఆఫీసర్ గ్రామస్తులు తండావాసులు ఎవరు దయచేసి రాత్రిపూట బయటకు రావద్దని తెలియజేశారు. మంగళవారం రోజు సీసీ కెమెరాలు బోనులు తీసుకొని వస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. త్వరలోనే చిరుత పులులను పట్టుకుంటామని ఫారెస్ట్ అధికారి తెలియజేశారు.

## ఆలయాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్.వెంకటేష్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని వాంబే కాలనీ ఆంజనేయ స్వామి విగ్రహంతో పాటు శివలింగము, నవగ్రహాలు, ధ్వజ స్థంభం, వినాయకుడు, కుమారస్వామి ప్రతిష్టాపన కార్యక్రమాలు, లక్ష్మీ గూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మల్లన్న స్వామి దేవాలయంలో అభయాంజనేయ స్వామి నవగ్రహాలు, నాగదేవత, గజస్తంభము, ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి దేవాలయ కమిటీ చూపుతున్న ఆసక్తిని ఆయన అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్.వెంకటేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సిఎచ్ నరసింహ, బంద రాజేష్ యాదవ్, గోవర్ధన్, హనుమంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరమణ, బొంబాయి రవి, రిషి, జగన్నాథ రెడ్డి, మధుకర్, జి రాజు, బి మహేష్, పూర్ణచందర్, బాలకృష్ణ, రమేష్, గాలయ్య, లక్ష్మీగూడ ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు అడికె మారయ్య, జనకంపల్లి ప్రవీణ్ కుమార్, అడికె జనార్ధన్, అడికె రాజ్ కుమార్, అడికె మహేందర్, అడికె శ్రీనివాస్, యెగ్గె శ్రీకాంత్, అడికె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలలో దెబ్బతిన్న రోడ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

: పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్
ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేయొద్దు

**జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష .**ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరంజిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్ల పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టెండర్లు పూర్తయిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను, బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు




ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆన్లైన్ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టిఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలనిఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ,డిఆర్ఓ పద్మజ రాణి, ,సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా కళలను కాపాడుకుందాం
## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**మర్రిగూడ ప్రభాత సూర్య 10** మర్రిగూడ మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి మూడవ మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సభకు కామ్రేడ్ గడ్డం రాంబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో కవి, రచయిత అందెశ్రీ నివాళులర్పించి సభను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ "ప్రజానాట్యమండలి స్థాపకులు, ప్రజా సంస్కృతి వారసులుగా మనం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా కళలను, కళాకారులను ఆదరించాలి. ప్రజా సంస్కృతిని కాపాడి, పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదీ" అన్నారు. తదుపరి మాట్లాడుతూ, "నేడు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న విష సంస్కృతి యువతను తప్పుదోవ పట్టిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి ఆటతో, పాటతో చైతన్య స్ఫూర్తిని ప్రజల్లో నింపుతోంది. 'కళా కాలం కోసం కాదు । కళ ప్రజల కోసం' అన్న నినాదంతో ప్రజానాట్యమండలి స్వాతంత్ర్య ఉద్యమం నుండి వీర తెలంగాణ సాయుధ పోరాటం వరకు ప్రజల పక్షాన నిలిచింది" అని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మతోన్మాద, విశ్వసంస్కృతిని ప్రోత్సహించే ప్రయత్నాలు చేస్తోందని, దానికి ప్రతిఘటించేందుకు ప్రజా కళాకారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. "రైతులకు



గిట్టుబాటు ధరలు, కార్మికులకు కనీస వేతనాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై పాటల ద్వారా, ఆటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా ప్రజలను మేల్కొలుపుతుంది ప్రజానాట్యమండలి" అని చంద్రమౌళి పేర్కొన్నారు. అదే విధంగా, ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు డిసెంబర్ 6, 7 తేదీలలో మాడుగులపల్లి మండల కేంద్రంలో సంస్కృతి ఉత్సవాల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా కళాకారులు ఈ సభల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాంబాబు, ఏర్పుల ఎల్లయ్య, ఏరుకొండ రాఘవేంద్ర, ఏ. కవిత, వడ్డె లోకేష్, వడ్డే హరికృష్ణ, నక్క ప్రమీల, బరిగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నెక్నాంపూర్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ కు వివరించిన మున్సిపల్ కమిషనర్
ప్రదీప్ కుమార్ కు వివరించిన మాజీ వార్డు సభ్యులు రాజు

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపల్ పరిధిలోని నేక్నాంపూర్ లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్, నేక్నాంపూర్ మాజీ వార్డు మెంబర్ ఎర్రోళ్ల రాజు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కోరారు. ఈ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని ఎస్సీ శ్మశానవాటికకు సరైన వసతులు లేవని, రక్షణ కోసం వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని రాజు కోరారు. దీంతో పాటు గ్రామంలో 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు పూర్తి శిథిలావస్థకు చేరాయని తెలిపారు. కనీస మరమ్మత్తులు కూడా నిర్వహించకపోవడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారి, నీరు నిలిచిపోతున్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన సీసీ రోడ్లను మంజూరు చేయాలని గ్రామ ప్రజల తరఫున కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. శ్మశానవాటికను ఆనుకుని ఒక నిర్మాణదారుడు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం సాగిస్తున్నారని రాజు ఫిర్యాదు చేశారు. భవన



నిర్మాణంలో తప్పనిసరిగా వదలాల్సిన 'సెట్ బ్యాక్' స్థలాన్ని వదలకుండా, పిల్లర్లను సరిహద్దుకు ఆనించి నిర్మిస్తున్నారని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ ఫిర్యాదులపై కమిషనర్ ప్రదీప్ కుమార్ తక్షణమే స్పందించారు. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. సదరు నిర్మాణదారుడికి నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారం 'సెట్ బ్యాక్' వదిలేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మంత్రి అజారుద్దీన్ ని సన్మానించిన

మునుగోడు నియోజకవర్గం మైనార్టీ
నాయకుడు ఎండి రహీంషరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10( ప్రభాత సూర్య):** హైదరాబాద్ నూతనంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి గా సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అజారుద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్.

## అందేశ్రీ కి ఘన నివాళి

**ఆత్మకూరు(ఎం), నవంబర్ 10( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ తెలంగాణ వాగ్గేయ కారుడు లోక కవి గా పేరుగాంచిన కవి రచయిత అందే శ్రీ చిత్ర పటానికి ఆత్మకూర్ (ఎం) మాండల కేంద్రం లో సామాజిక ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల ఆకలి పేగుల బాధలు, ఉద్యమ భావాలను తన పాటల, రచనల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి తెలంగాణ లో ప్రతి హృదయాన్ని ఉద్యమం వైపు నడిపించిన అందేశ్రీ మరణం జీర్ణించుకోలేక పోతున్నామని ఆయన మరణం తెలంగాణ సాహితి లోకానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సామాజిక ఉద్యమ నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు ఎలిమినేటి నగేష్, చామపురం వెంకన్న మాల, గంధమల్ల ముత్తయ్య మాదిగ, సామ బుచ్చిరెడ్డి, సుంచు భాస్కర్ మాదిగ, యేశబోయిన నర్సింహ్మా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ తమ హక్కుల కోసం తెలుసుకోవాలి.

:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య
జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగ




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు న్యాయ అవగహన సదస్సు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య న్యాయ అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ( డి ఎల్ ఎస్ ఏ ), సంగారెడ్డి ఆధ్వర్యంలో నేడు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహనా శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినులకు మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి–సహ సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకోవడం, చట్టాన్ని అర్థం చేసుకోవడం, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందడం అత్యంత అవసరమని తెలిపారు. చట్టం ప్రతి పౌరునికి రక్షణ కవచం వంటిదని, మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సమాజంలో ధైర్యంగా నిలబడాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, గృహ హింస నిరోధక చట్టం, దౌరి నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, సైబర్ నేరాల నివారణ,ఉచిత న్యాయ సహాయ సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ 181, బాలల కోసం 1098 వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా చట్టపరమైన జ్ఞానాన్ని పెంపొందించుకుని, సమాజంలో సక్రమమైన చట్ట అవగాహన కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆమె జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు, పారా లీగల్ వాలంటీర్లు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే కళలు, క్రీడలపై దృష్టి పెట్టాలి

మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** విద్యార్థి దశ నుంచే కళలు, క్రీడలపై దృష్టి పెట్టాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ప్రతిభను అభినందించిన మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టీచ్ ఫర్ చేంజ్, పేగా సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య పోటీల్లో మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని మహిమాన్విత ప్రథమ బహుమతి సాధించింది. ఈ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డి.హరిచందన చిన్నారికి ఏసర్ ల్యాప్‌టాప్ బహుమతిగా అందజేశారు. దీంతో మణికొండలోని పాఠశాలలో ఆ విద్యార్థికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణారెడ్డి మహిమాన్వితను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా గొప్ప ప్రతిభ కలిగి ఉన్నారన్నారు. వారిని గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందిస్తే, వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని, మహిమాన్విత విజయం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఇలాంటి పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో మేము ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకుడు శ్రవణ్ కుమార్, గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై సీఐటీయూ నిరంతర పోరాటం








పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ లు

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** సిఐటియు రంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభల మొదటిరోజు ప్రారంభ,బహిరంగ సభ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అధ్యక్షతన కాటేదాన్ చౌరస్తాలో గుంటి యాదయ్య ఎల్.ఎల్.బి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుంటి యాదయ్య అడ్వకేట్ వృత్తిలో ఉండి గగన్ పాడు పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల అండగా ఉంటూ కార్మికులకు హక్కుల వివరాలు తెలుపుతూ పోరాటాలకు మద్దతు తను చివరి వరకు కార్మికుల పక్షపాతిగా ఉండి ఈ మధ్యకాలంలోనే అమరులయ్యారన్నారు. రంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్ నలుమూల్లో ఉన్న భారీ పొడవున ఉన్న జిల్లా రంగారెడ్డి జిల్లా ఈ రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా పారిశ్రామిక క్లస్టర్ ఉన్నాయన్నారు. అందులో పని చేస్తున్న కార్మిక వర్గాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికులతో శ్రమదోపిడి చేసుకుంటూ కార్మిక హక్కులను అమలు చేయట్లేదన్నారు. పరిశ్రమలలో ఆ పరిశ్రమలలో కార్మికుల చట్టాల ఆధారంగా కార్మికులకు వేతనాలు ఇతర బెనిఫిట్స్ కల్పించాలన్నారు. తెలంగాణలో హైదరాబాదు సెంటర్ గా ఉంటున్న దేశంలోనే పేరుగాంచిన హైదరాబాద్ కు అనేకమంది వలస కార్మికులు వచ్చి ఇక్కడ తమ కుటుంబాల పోషణ కోసం పనిచేసుకుంటున్నారన్నారు వలస కార్మిక చట్టాలను, వలస కార్మికులకు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని అమలు కానివ్వట్లేదని, వలస కార్మికుల జీవితాలు మారాలంటే వారందరికీ వలస కార్మిక చట్టాలు ఆధారంగా అమలు చేయాలన్నారు. అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలనే రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడి ధరలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు. ఆ లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, మున్సిపాలిటీ కార్మికులు రోజువారి పనులు చేస్తూ ప్రభుత్వాలు మారినా వారి వేతనం పెంచకుండా కాలయాపన చేస్తూ వాళ్ళు అనేక రోగాల భారీన పడిన వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ లేకపోవడం దుర్మార్గమన్నారు. వారందరికీ ఇన్సూరెన్స్, పర్మినెంట్ రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26 వేల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులు, హమాలీ గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ జీవోను రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనం కార్మికులు, అత్యధికంగా పనిచేస్తున్న సందర్భంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తీవ్ర ఇబ్బంది గురి అయ్యి ఆటోలు నడవక ట్రాలీ, ఆటోలు గిరాకులు లేక డీసీఎంలు గూడ్స్ వెహికల్స్ వీరందరికీ తెలంగాణ రాష్ట్రం టి యు యాప్ తీసుకువచ్చి ప్రైవేట్ యాప్ లను రద్దు చేసి వారందరికీ ఆన్లైన్ విధానం ద్వారా వసతి కల్పిస్తూ రవాణా కార్మికులకు రూ.12 వేల రూపాయలు చెల్లిస్తూ వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలన్నారు. స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్, ఆయాలు మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీం వర్కర్స్ పేరుతో పని చేసిన కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా వాళ్ళవి కోరికలన్ని పరిష్కరించాలి. భవన నిర్మాణ కార్మికులందరికీ అడ్డాల దగ్గరికి వచ్చి లేబర్ అధికారులు ఇన్సూరెన్స్ సౌకర్యం కార్డు చేయించాలన్నారు. చిన్న అడ్డలకు రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయాలి వారందరికీ టు వీలర్ వెహికల్స్ పనికి వచ్చి పోయే విధంగా ఉచితంగా ఇవ్వాలన్నారు. వారి బోర్డును ప్రైవేటు శక్తులకు అప్పచెప్పకుండా ప్రభుత్వమే నడిపించాలన్నారు. ప్రైవేటు కాలేజీలు, కళాశాలలో ప్రైవేటు సూపర్ మార్కెట్స్, వాచ్మెన్లు, కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పెరిగిన ధరల కనుగుణంగా వారి జీవాలను మార్చి వేతనంతో కూడినటువంటి ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వాలు చూడాలి స్త్రీ, పురుష లింగ బేధం లేకుండా అందరికీ సమానత్వం ఉండాలని, అన్ని రంగాల కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత తదితర అంశాలన్నీ పరిష్కరించాలన్నారు. ఈ మహాసభలలో గత మూడేళ్ల కాలంలో జరిగినటువంటి పోరాటాలు రాబోయే మూడేళ్ల కాలంలో జరగబోయే అటువంటి పోరాటాలకు కోసం కార్మిక వర్గ చైతన్యం కోసం వారి జీవితాల్లో వెలుగు నింపడం కోసం చర్చలు జరుగుతాయన్నారు. ఇక్కడ నుంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం మనమందరం ముందుండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, కోశాధికారి జి కవిత, ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్, అల్లి దేవేందర్, కీసరి నర్సిరెడ్డి, జగదీష్, కిషన్, బిసా సాయిబాబు, సహాయ కార్యదర్శిలు బ్రహ్మయ్య, ఎస్ రామ్మోహన్ రావు, స్వప్న, వీరయ్య, సునీత, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సభా అనంతరం కాటేదాన్ చౌరస్తా నుంచి పరిశ్రమల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్నటువంటి ఐదు డివిజన్ల కన్వీనర్లు వి.సి.కే భాస్కర్, చుక్క మోహన్, బచ్చలకూర స్వామి, కాలే రాజు, బి వెంకటయ్య, ఐదు మంది కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ ర్యాలీలో జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాల నుంచి కార్మికులు హాజరయ్యారు.

# తలాపాపం చెరో పిడేకెడు అన్నట్లుగా భూమి అన్యాక్రాంత అంశం

జగిత్యాలలో భూ వివాదం పై పారదర్శక విచారణ జరపాలి.
ఆక్రమణ జరిగితే తక్షణమే ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి.
మున్సిపల్, రెవెన్యూ విభాగాలా నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి.
ఈ అంశం పై అవసరం అయితే సీఎస్ని కలిసి విజ్ఞప్తి చేస్తాం
జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వంద కోట్ల భూమి కబ్జా అయ్యిందని వస్తున్నా ఆరోపణలు, పత్రిక కథనలపై అధికార గణం తక్షణమే స్పందించి వివాదం పై పారదర్శక విచారణ జరిపించాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత– సురేష్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కి వెళ్లి అదనపు కలెక్టర్ లత కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత 70 ఏళ్ల నుండి సమస్య ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ఎకరాల భూమి ప్రభుత్వం నుండి వెళ్లి వ్యక్తుల చేతిలో బంధీ అయ్యిందని విమర్శించారు. జగిత్యాల లోని 138 సర్వే నెంబర్ లో ఉన్న భూమి విషయం చుస్తే తలా పాపం చేరో పిడికెడు అన్నట్టుగా ఉందని విమర్శించారు. ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలనే కేసీఆర్ స్ఫూర్తి తో బీఆర్ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాడు అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది ఎవరు? ఈ విషయం పై మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వసంత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా ధారాదత్తం చేయడంలో భాగం ఉన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవహారం అంత కిభాల చుట్టే తిరుగుతుందని, కిభాల ప్రతిని ట్రాన్స్ లేట్ చేయించి వాస్తవాలను బయటపెట్టాలన్నారు.విచారణలో భూ అక్రమాలు జరిగితే భూమిని స్వాదీనం చేసుకోవడంతో పాటుగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వసంత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశం ఇక్కడితోనే ఆగదని, హై కమాండ్ ద్రుష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి వారి సహకారంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేస్తామని వసంత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్, నాచుపెల్లి రెడ్డి, అనురాధ, నక్క గంగాధర్, రిజ్వాన్, నీలి ప్రతాప్, గంగిపెల్లి వేణుమాధవ్, గాజుల శ్రీనివాస్, మధుకర్,ప్రణయ్,భగవాన్ రాజ్ కోటగిరి మోహన్,నవదీప్, జవీద్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి



**జగిత్యాల :** ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జగిత్యాల జిల్లా 3వ మహాసభ సోమవారం జిల్లా కేంద్రంలోని ఎల్జీ గార్డెన్ లో నిర్వహించారు. ఈ మహాసభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్మూరి లత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పి.జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని విమర్శించారు నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మహిళా శ్రామికులైన ఆశా వర్కర్ల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తుందని పేర్కొన్నారు ఆశా వర్కర్లు లేకపోతే గ్రామీణ ప్రాంత వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని తెలిపారు. ఆశా వర్కర్లకు పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ధర్నాలు పోరాటాలు నిర్వహించకుండా పోలీసులు ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల్ని అరించటంలో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే విధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇప్పటివరకు ఎందుకు జీవో విడుదల చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోతే అంత్యక్రియలు ఖర్చు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు. సిఐటియూ నిర్వహించిన పోరాటాల వల్లనే ఆశా వర్కర్లకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. అసలు వేతనమే లేని స్థానంలో నుండి 9,900 వేతనం పొందేటువంటి స్థాయికి ఆశ వర్కర్లు వచ్చారంటే అందుకు సిఐటియూ పోరాటాలే కారణమని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశా యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఇందూరి సులోచన, జిల్లా అధ్యక్షులు గా ఆర్మూరి లత, జిల్లా ప్రధాన కార్యదర్శి గా రాయికంటీ దివ్య, కోశాధికారిగా మెట్టు మమత, ఉపాధ్యక్షులు గా ప్రేమలత, సుగుణ, జ్యోతి,సహాయ కార్యదర్శులు గా రూప, యశోద,వనిత లతో పాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ జిల్లా మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, జిల్లా నాయకులు వి.వెంకటాచారి, కుంచం శంకర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.స్వప్న, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి మమత,నాయకులు దివ్య ,లక్ష్మీ ,వసంత, సరస్వతి, విజయ రాణీ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## 100 కోట్ల భూ కబ్జాపైవేగవంతంగా విచారణ పూర్తి చేయాలి

**మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**




**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో సంచలనంగా మారిన 100 కోట్ల భూకబ్జాపై వేగవంతంగా విచారణ జరపాలని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత –సురేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. జగిత్యాల పట్టణంలో గత వారం, పది రోజులుగా జరుగుతున్న 100 కోట్ల భూకబ్జా అంశంపై విచారణ వేగవంతం చేస్తూ, జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల సర్వే నెంబర్ 138తో పాటుగా, ఆ భూమిని అనుకోని చుట్టూ ఉన్న సర్వే నెంబర్ సర్వే నెంబర్ లలో భూమి అన్యాక్రతం అయినట్లుగా ఆరోపణలు, వాటి ఆధారంగా పత్రికలు, మీడియాలో వస్తున్న వార్త కథనాల నేపథ్యంలో జిల్లా అధికారం యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఇదే స్థలం అనుకోని అనేక వ్యాపార, వాణిజ్య స్థలాలు సైతం ఉన్నందున నిష్పక్షపాత విచారణ జరిపి, ప్రభుత్వంకు సంబంధించిన భూమి దురాక్రమణకు గురైనట్లయితే వెంటనే స్వాదీనపరిచ్చుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత– సురేష్ భారత రాష్ట్ర సమితి పక్షాన సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.100 కోట్ల పైబడిన ఆస్తి కబ్జాపై ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది విధితమే. ఈ క్రమంలో కబ్జా అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని వివిధ పార్టీల మద్దతు కూడా లభిస్తోందన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే సైన్స్ ఫెయిర్

**పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్**

**సాయి జీనియస్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం**




**కోరుట్ల :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ – 2025) నిర్వహించారు.ఈ సంధర్భంగావిద్యార్థులు సైన్స్, సోషల్,లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేం దుకు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనల కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న వినియోగదారుల సమాఖ్య

**సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి**

**హైదరాబాద్ :** వివిధ దశలలో వినియోగదారులలో చైతన్యం పెంచేందుకు భారత వినియోగదారుల సమాఖ్య (సిసిఐ) నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నదని, దీనిలో భాగంగా సిసిఐ జోనల్, జిల్లా స్థాయిల్లో విస్తరణ చేస్తున్నదని సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ భవన్ లో సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వినియోగదారుల పక్షాన నిలబడి వారికి అండగా రూపొందించబడిన చట్టాలు బ్యూరోక్రాట్లు, వ్యాపార ఉత్పత్తిదారుల అజమాయిషితో నీరుగారిపోతున్నాయన్నారు. జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులకు నాయకత్వం వహిస్తున్న సిసిఐ చట్టాల రూపకల్పనలో కీలక భూమిక నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాజధాని వరకు వివిధ స్థాయిలో ఉన్న వినియోగదారుల సమస్యలను గుర్తించి వారి పక్షాన పోరాడుతున్న క్రమంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మరింత చేయూతనిచ్చేందుకు సీసీఐ జోనల్ ఇన్చార్జిల నియామకం చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జోన్లను ఏర్పాటు చేసి సీనియర్ వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులను, సీసీఐకి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో ఏర్పాటుచేసిన కమిటీలను సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి ప్రకటించారు. నెలాఖరుకల్లా జిల్లా స్థాయిలో సిసిఐ ప్రతినిధుల ఎంపిక పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో సిసిసి సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్, సీసీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ హరిప్రియ రెడ్డి, సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుప్రభ హత్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రావుల రంజిత్ కుమార్, సందు ప్రవీణ్, కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి , ప్రవీణ, రంగన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీసీఐ జోనల్ ఇన్చార్జులు వీరే...**

ఆదిలాబాద్ జోనల్ ఇన్చార్జిగా మాజీద్, వరంగల్ జోనల్ ఇన్చార్జిగా బి శ్రవణ్ కుమార్, నల్గొండ జోనల్ ఇన్చార్జిగా ఎం .యశ్వంత్ కుమార్, హైదరాబాద్ జోనల్ ఇంచార్జ్ గా ఏవి రావు, మహబూబ్ నగర్ జోనల్ ఇన్చార్జిగా అనుదివ్య లను నియమించారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ దే

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని ఆయన ఆరోపించారు. లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందని అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ–విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు.

## బూటు విసిరినట్లు వీడియో సృష్టించారు

దిల్లీ

కృత్రిమ మేధ (ఏఐ) వల్ల హాని కూడా ఉంటుందని, తన కోర్టు రూంలో షూ విసిరినట్లు కల్పించిన వీడియో గురించి తెలుసునని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ చెప్పారు. న్యాయవ్యవస్థలో ఏఐ సాధనాల వాడుకను నియంత్రించడానికి మార్గదర్శకాలు రూపొందించేలా చూడాలని కోరుతూ దాఖలైన అభ్యర్థనపై రెండువారాల తర్వాత వాదనలు వినడానికి ఆయన నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం అంగీకరించింది. ఎలాంటి తనిఖీలేని ఏఐ సాధనాలను కోర్టు వ్యవహారాల్లో వాడుతున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది అభినవ్ శ్రీవాస్తవ తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం ఇవి పక్షపాతంతో వ్యవహరిస్తాయని, దాని తార్కికత గురించి వాటిని సృష్టించినవారికీ అర్థంకానంత అపారదర్శకత ఉంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. వాడుకదారు ఉద్దేశించని పదాలు, చిత్రాలను కూడా చూపించేలా సంక్లిష్ట ప్రక్రియ ఉంటుందని, అది అనేక సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. న్యాయవ్యవస్థలో వాడే ఏఐలో డేటా నిష్పక్షపాతంగా ఉండాలని, దానిలో భాగస్వాములైనవారికి జవాబుదారీతనం నిర్ణయించాలని తెలిపారు. లేనిపక్షంలో సైబర్‌దాడుల ముప్పు ఎక్కువగా ఉంటుందన్నారు. ఎలాంటి విపరిణామాలు ఉంటున్నాయంటే.. అని ఆయన వాదన కొనసాగించబోతుండగా సీజేఐ జోక్యం చేసుకున్నారు. '..దాని గురించి మాకు తెలుసు. మాపైనా ఎలాంటి వీడియోను కల్పించారో చూశాం' అని చెప్పారు. సాధారణ ఏఐకి, జనరేటివ్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి తీసుకువస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందన్నారు. దీనిని నియంత్రించే మార్గదర్శకాలు రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టును కోరారు.

## బిహార్లో నేడే తుది పోరు

పట్నా

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు చివరి అంకానికి చేరాయి. రెండోది, చివరి విడత ఎన్నికల్లో 122 స్థానాలకు మంగళవారం పోలింగ్ జరుగనుంది. వివిధ ప్రధాన పార్టీల నేతలు సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 3.75 కోట్ల మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని ఈవీఎంలతో నిక్షిప్తం చేయనున్నారు. వీరిలో 1.75 కోట్ల మంది మహిళలే. 18–19 ఏళ్ల వయసుగల నవయువ ఓటర్లు 7.69 లక్షల మంది. సజావుగా పోలింగ్ నిర్వహణకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లూ చేసింది. 45,399 పోలింగ్ కేంద్రాలను సిద్ధంచేసింది. వీటిలో 40,073 కేంద్రాలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయి. 8,491 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వీటిలో ఒక్క గయాజీలోనే 1,084 కేంద్రాలు ఉన్నాయి. వీటితోపాటు మొత్తం 122 స్థానాల్లోనూ భారీగా భద్రతాబలగాలను మోహరించారు. ఇప్పటికే 500 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ముందస్తు ఎన్నికల విధుల్లో ఉండగా.. వీటితోపాటు మరో 500 కంపెనీల సాయుధ సిబ్బందికి పోలింగ్ బాధ్యతలు అప్పటించారు. వీరుగాక 60 వేల మంది బిహార్ పోలీసులు, 30 వేల బిహార్ సాయుధ పోలీసు సిబ్బంది, 20 వేల మంది హోంగార్డులు, శిక్షణలో ఉన్న మరో 19 వేల మంది కొత్త పోలీసులు, ఇతర రాష్ట్రాలకు చెందిన 2 వేల మంది సిబ్బందిని మోహరించారు. నవాదా జిల్లా హిసువా స్థానంలో అత్యధికంగా 3.67 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. లౌరియా, చంపటియా, రక్సౌల్, త్రివేణిగంజ్, సుగౌలీ, బణ్‌మన్‌ఖీ సీట్లలో 22 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. అసెంబ్లీలోని మొత్తం 243 స్థానాలకు గాను 121 స్థానాలకు ఈ నెల 6న జరిగిన మొదటి దశ ఎన్నికల్లో 65 శాతానికిపైగా పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. రెండు దశల్లో కలిపి ఈ నెల 14న ఓట్లు లెక్కించి తుది ఫలితాలను ప్రకటిస్తారు.

**సీమాంచల్‌పైనే పార్టీల దృష్టి**

ఎన్నికలు జరిగే జిల్లాల్లో అత్యధికం పూర్వాంచల్ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇది ముస్లిం ప్రాబల్య ప్రాంతం కావడంతో బీజేపీ–జేడీయూ నేతృత్వంలోని పాలక ఎన్‌డీఏ, విపక్ష ఇండీ కూటమి పార్టీలతో కూడిన మహాగఠ్‌బంధన్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ముస్లిం ఓట్లు తనకేనని గఠ్‌బంధన్ భావిస్తుండగా.. చొరబాటుదార్లకు విపక్షం అండగా నిలుస్తోందని ఎన్‌డీఏ ఆరోపిస్తోంది. నితీశ్‌కుమార్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు బ్రిజేంద్రప్రసాద్ యాదవ్ (సుపౌల్), లేశీ సింగ్ (ధమ్‌దాహా), షీలా మండల్ (ఫుల్‌పరాస్), జమాఖాన్ (చైన్‌పూర్)–జేడీయూ.. ప్రేమ్‌కుమార్ (గయ), రేణుదేవి(బెతియా), నీరజ్‌కుమార్ సింగ్(ఛతర్‌పూర్), మాజీ ఉపముఖ్యమంత్రి తార్‌కిశోర్ ప్రసాద్ (కతిహార్)–బీజేపీ.. పీసీసీ అధ్యక్షుడు రాజేశ్‌కుమార్ (కుటుంబ), కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత షకీల్ అహ్మద్ ఖాన్ (కద్వా), సీపీఐఎంఎల్–లిబరేషన్ పక్ష నేత మెహబూబ్ ఆలం (బలరాంపూర్) బరిలో ఉన్నారు. కాగా, హెచ్‌ఏఎంకు కేటాయించిన ఆరు స్థానాలకు, ఆర్‌ఎల్‌ఎంకు ఇచ్చిన ఆరు స్థానాల్లో నాలుగింటికి రెండో దశలోనే పోలింగ్ జరుగుతోంది.

**స్త్రీ-పురుష వారీ ఓటింగ్ వివరాలేవీ?: తేజస్వీ**

బిహార్‌లో జరిగిన తొలి దశ ఎన్నికల్లో స్త్రీ–పురుషుల వారీగా ఓటింగ్ వివరాలను ఎన్నికల కమిషన్ వెల్లడించకపోవడాన్ని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రశ్నించారు. ఈ నెల ఆరో తేదీన తొలి దశ ఎన్నికలు జరిగాయని, సోమవారం నాటికి నాలుగు రోజులు పూర్తయినా ఆ వివరాలను ప్రకటించలేదని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని, ఇంతకుముందు ఎన్నికలయిన వెంటనే ఈ సమాచారం బహిర్గతమయిదేని గుర్తు చేశారు.

## న్యాయవాదుల వస్త్రధారణతో కరడుగట్టిన నేరగాళ్లు వస్తున్నారు!

దిల్లీ



న్యాయస్థానాల ప్రాంగణాల్లో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయవాదుల వస్త్రధారణలో కరడుగట్టిన నేరగాళ్లు కోర్టుల వద్దకు వస్తున్నారని పేర్కొంది. దేశంలోని పలు ట్రయల్ కోర్టుల వద్ద పోలీసులు, కక్షిదారులతో న్యాయవాదుల ఆహార్యంలో ఉన్న వ్యక్తులు ఘర్షణలకు దిగిన ఘటనలను ప్రస్తావిస్తూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. 'పంజాబ్, హరియాణా, దిల్లీల్లోని కోర్టుల వద్దకు నేరగాళ్లు.. న్యాయవాదుల మాదిరిగా నల్ల కోట్లు ధరించి వచ్చి పోలీసులు, ఇతర కక్షిదారులపై దాడులకు పాల్పడ్డారు. ఆ నేరగాళ్లను ముందే గుర్తించే యంత్రాంగమేదీ పోలీసులకు లేదు. పిటిషనర్లు, పోలీసులు, న్యాయవాదుల మధ్య కూడా ఇటీవల ఘర్షణలు జరుగుతున్నాయి' అని ధర్మాసనం తెలిపింది. ఈ తరహా ఘటనలను నివారించేలా, ట్రయల్ కోర్టుల వద్ద భద్రతను పెంపొందించేలా దేశమంతటికీ మార్గదర్శకాలు రూపొందిస్తామని వెల్లడించింది. కోర్టు పనివేళల్లో, కోర్టు ప్రాంగణంలో ఎవరినైనా అరెస్టు చేయడం/నిర్బంధించడం, అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలను పోలీసులు సంబంధిత జడ్జి అనుమతితోనే తీసుకోవాల్సి ఉంటుందన్న కేరళ హైకోర్టు ఆదేశాలను ఆ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. అలాంటి గంపగుత్త ఉత్తర్వు వివిధ సందర్భాల్లో పోలీసుల విధులను అడ్డుకుంటుందని అధికారుల సంఘం పేర్కొంది. ఈ వివాదానికి చాలా విస్తృత పరిధి ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. దేశవ్యాప్త మార్గదర్శకాలు అవసరమని అభిప్రాయపడింది. తదుపరి విచారణను జనవరి నెలకు వాయిదా వేసింది.

# ఢిల్లీలో భారీ పేలుడు

-**మొదటిపేజీ తరువాయి**

కనిపించాయి. మృతదేహాలు ఛిద్రమై శరీర భాగాలు చెల్లాచెదురుగా రోడ్డుపైన, పక్కనే ఉన్న వాహనాలపైనా పడ్డాయి. పేలుడు ధాటికి.. చుట్టూ ఉన్న వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆరు కార్లు, రెండు ఈ–రిక్షాలు, ఒక ఆటో అగ్నికి ఆహుతైపోయాయి. మొత్తం 22 కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటనాస్థలికి సమీపంలోని పలు దుకాణాలు ధ్వంసమయ్యాయి. భవనాలు కంపించాయి. ఈ పేలుడు జరిగిన మూడు నిమిషాలకే అగ్నిమాపక శాఖకు ఫోన్ కాల్ వెళ్లింది. వెంటనే ఏడు యూనిట్ల అగ్నిమాపక సిబ్బంది 20 ఫైరింజన్లతో అక్కడికి చేరుకుని మంటలార్పేందుకు రంగంలోకి దిగి.. 7.29 గంటలకల్లా.. అంటే పేలుడు జరిగిన 40 నిమిషాల్లోనే మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ పేలుడుకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీశ్ గోల్చా వెల్లడించారు. "సాయంత్రం 6.52 గంటలకు.. రెడ్‌ఫోర్ట్ మెట్రోస్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడడంతో నిదానంగా వచ్చిన ఒక కారు అక్కడ ఆగీ ఆగగానే పేలిపోయింది. ఆ సమయంలో ఆ కారులో ప్రయాణికులున్నారు. పేలుడు ధాటికి దాని చుట్టుపక్కలున్న వాహనాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి" అని ఆయన తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసు బలగాలతోపాటు.. జాతీయ దర్యాప్తు సంస్థ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్, సీఆర్పీఎఫ్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు ఏజెన్సీల అధికారులు అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్టు వివరించారు. పరిస్థితిని అనుక్షణం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు తెలుపుతున్నట్టు వెల్లడించారు. పేలిపోయిన కారులో ముగ్గురు ఉన్నట్టు మరో సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. "పేలుడు జరిగిన చోట ఎలాంటి గుంతా పడలేదు. పేలుడు ధాటికి గాయపడ్డవారి శరీరాల్లో ఎలాంటి పెల్లెట్లూ కనిపించలేదు. బాంబు పేలుడు అయితే ఇలా జరగడం అసాధారణం. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం" అని ఆయన వివరించారు. అందులో భాగంగా.. ఆ కారు ఏయే ప్రాంతాల్లో తిరిగిందో తెలుసుకోవడానికి నగరంలోని అన్ని సీసీటీవీ కెమెరాలనూ జల్లెడపడుతున్నారు. పేలుడుకు ముందు ఏదైనా అనుమానాస్పదంగా కనిపించిందా? అని స్థానికులను, ప్రత్యక్షసాక్షులను ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో పేలుడుకు ముందు నమోదైన ఫోన్‌కాల్స్ డేటాను విశ్లేషిస్తున్నారు.

**కారెవరిది?**

హరియాణా రిజిస్ట్రేషన్‌తో ఉన్న హ్యూందాయ్ ఐ20 కారులో పేలుడు జరిగినట్టు పోలీసులు తెలిపారు. ఈ కారు నదీం అనే వ్యక్తి పేరిట ఉన్నట్టు సమాచారం. కారు యజమానిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి



తీసుకున్నారు. నిజానికి ఈ కారును ఏడాదిన్నర క్రితం సలీం అనే వ్యక్తి.. దేవేంద్ర అనే వ్యక్తికి విక్రయించాడని సమాచారం. గురుగ్రామ్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. దేవేంద్ర ఆ తర్వాత ఆ కారును హరియాణాలోని అంబాలకు చెందిన వ్యక్తికి అమ్మినట్టు తెలిసింది.

**భయంతో పరుగులు..**

"అంత పెద్ద భారీ పేలుడు శబ్దాన్ని మా జీవితంలో ఎప్పుడూ వినలేదు" అని ఘటనాస్థలికి సమీపంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు పలువురు తెలిపారు. "పేలుడు జరిగిన సమయంలో నేను నా దుకాణంలో ఉన్నాను. పేలుడు ధాటికి నా కుర్చీలోంచి కింద పడిపోయాను. వెంటనే లేచి బయటకు పరుగెత్తాను. చాలామంది ఆ సమయంలో తలోదిక్కుకూ పరుగులు తీయడం కనిపించింది" అని అక్కడి ఒక దుకాణదారు చెప్పారు. "నేను మా ఇంటి టెర్రస్ మీద ఉండగా.. పెద్ద పేలుడు శబ్దం వినిపించింది. చూస్తే దూరంగా అగ్ని జ్వాలలు. పేలుడు ధాటికి భవనాల కిటికీలు కదిలిపోయాయి" అని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు. పేలుడు ఘటనతో ఢిల్లీని అనుకుని ఉన్న యూపీ జిల్లాల్లో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. మతపరంగా, ఇతరత్రా సున్నితమైన ప్రార్థన మందిరాలు, ఢిల్లీ సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేశారు.

**మా వాళ్లని చూడనివ్వట్లేదు..**

ఈ పేలుడులో గాయపడ్డవారి కుటుంబసభ్యులు, బంధువులు.. విషయం తెలియగానే ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి చేరుకుని తమవారి కోసం ఆందోళనతో ఆరా తీశారు. గాయపడ్డ తమవారిని చూడ్డానికి ఆస్పత్రి సిబ్బంది తమను అనుమతించట్లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, పేలిన కారు కదలికల కోసం సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. ఆ కారు దరియాగంజ్ మార్కెట్ నుంచి బయల్దేరి సాయంత్రం 4 గంటల సమయానికి సునెహ్రీ మసీదు పార్కింగ్ ఏరియా వద్దకు చేరుకున్నట్టు గుర్తించారు. అనంతరం ఆ కారు మళ్లీ ఛత్తా రైల్‌చౌక్ వద్ద యూటర్న్ తీసుకుని.. లోయర్ సుభాష్ మార్గ్ దిశగా వెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. అక్కడ ఆ కారు సిగ్నల్ వద్దకు చేరుకుంటూ నెమ్మదించిందని.. అప్పుడు పేలుడు జరిగిందని ఓ అధికారి తెలిపారు. పేలుడు దెబ్బకు కారులో ఉన్న ముగ్గురూ ఛిద్రమైపోయారని తెలిపారు.

**పేలుడుకు కారణం ఇప్పుడే చెప్పలేం..**

పేలుడు ఘటనపై కేంద్రం హోంమంత్రి అమిత్ షా ఢిల్లీ పోలీసు కమిషనర్‌తో, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, ఎన్ఐఏ చీఫ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పేలుడు ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేలుడుకు కారణం ఏంటి అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. అనంతరం ఆయన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అక్కణ్నుంచీ నేరుగా ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇక.. సోమవారం రాత్రి 12 గంటల సమయానికి.. మృతుల్లో.. అశోక్, అమర్ అనే ఇద్దరిని మాత్రమే పోలీసులు గుర్తించారు. మిగతా మృతదేహాలు ఎవరివో ఇంకా గుర్తించాల్సి ఉంది. ఈ పేలుడు తమ పనేనని ఇంతవరకూ ఏ ఉగ్రసంస్థా ప్రకటించలేదు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

శ్రీనగర్/ఫరీదాబాద్

దేశంలో భారీ మారణ హోమం సృష్టించేందుకు పన్నాగం పన్నిన ఒక ముష్కరమూక గుట్టుమట్లను మూడు రాష్ట్రాల పోలీసు బృందం విజయవంతంగా ఛేదించింది. గత పక్షం రోజులుగా జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న ముమ్మర సోదాలు, దాడుల్లో ఏకంగా 2,913 కేజీల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఏకే%–%56 రైఫిల్, ఏకే క్రిన్‌కోవ్ పిస్టల్, ఒక చైనీస్ స్టార్ పిస్టల్, ఇటలీ తయారీ బెరెట్టా పిస్టల్, ఒక సబ్‌మెషిన్ గన్, బుల్లెట్లు, మందుగుండుతోపాటు పేలుడు సంబంధ ముడి సరుకులు, రసాయనాలు, మండే ధాతు వులు, ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు, బ్యాటరీలు, వైర్లు, రిమోట్ కంట్రోల్స్, టైమర్లు, వాకీటాకీ, మెటల్ షీట్లను పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. నేరమయ డాక్యుమెంట్లతోపాటు ఐఈడీ వంటి పేలుడుపదార్థాల తయారీ విధాన పత్రాలను పోలీసులు పట్టుకెళ్లారు. ఇటీవలికాలంలో ఇంత మొత్తంలో పేలుడు పదార్థాలను కశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పోలీసుల సంయుక్త బృందం స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారి. జైషే మొహమ్మద్, అన్సార్ ఘజ్‌వాత్%–%ఉల్%–%హింద్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్న ముగ్గురు వైద్యులుసహా మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్‌చేశారు. వీళ్లలో ఒక మహిళా డాక్టర్ సైతం ఉండటం గమనార్హం. వీళ్లకు సంబంధించిన నివాసాలు, అద్దె ఇళ్లు, స్థలాల్లో సోదాల తర్వాత భారీ ఎత్తున పేలుడుపదార్థాల జాడను పోలీసులు కనుగొన్నారు. 350 కేజీల పేలుడు పదార్థం, అసాల్ట్ రైఫిల్, హ్యాండ్‌గన్ జాడను ఆదివారమే కనిపెట్టగా సోమవారం 2,563 కేజీల పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. జమ్మూకశ్మీర్‌తోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లలో జరిగిన విస్తృతస్థాయి దాడుల్లో వీళ్లందరినీ అరెస్ట్‌చేశారు. అరెస్టయిన ఎనిమిది మందిలో ఏడుగురు కశ్మీరీలే కావడం గమనార్హం. అరిఫ్ నిసార్ దార్ అలియాస్ సాహిల్, యాసిర్ ఉల్ అష్రఫ్, మఖ్సూద్ అహ్మద్ దార్ అలియాస్ షాహిద్(నౌగమ్), మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్(షోపియాన్), జమీర్ అహ్మద్ అహంగీర్ అలియాస్ ముత్లాషా(వకురా), డాక్టర్ ముజామిల్ అహ్మద్ ఘనీ అలియాస్ ముసేబ్ (పుల్వామా), డాక్టర్ ఆదిల్(కుల్గామ్)లతోపాటు లక్నోకు చెందిన వైద్యురాలు



షాహీన్‌ను పోలీసులు అరెస్ట్‌చేశారు. అత్యంత గౌరవప్రద వైద్యవృత్తిలోని నిపుణులు, విద్యార్థులను ఉగ్రవాదంలోకి దింపి ముష్కరులు వైట్‌కాలర్ ఉగ్రనెట్‌వర్క్‌ను సృష్టించగా దాని గుట్టుమట్లను విజయవంతంగా ఛేదించామని సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసు విభాగం ప్రకటించింది.

**పోస్టర్‌లతో మొదలై.. అరెస్ట్‌ల దాకా..**

కశ్మీర్‌కు చెందిన ఒక డాక్టర్ అరెస్ట్‌తో ఈ మొత్తం నెట్‌వర్క్ అంశం వెలుగులోకి వచ్చింది. కుల్గాంలోని వాన్‌పురాకు చెందిన డాక్టర్ ఆదిల్ అహ్మద్ రాటర్ భారత భద్రతాబలగాలను బెదిరిస్తూ శ్రీనగర్, బాన్‌పొరా నౌగామ్‌సహా పలుచోట్ల అక్టోబర్ 19న పోస్టర్లు అంటించాడు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఇతడిని గుర్తించి పోలీసులు నవంబర్ ఏడో తేదీన అరెస్ట్‌చేశారు. అతడిని విచారించగా కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఆదిల్‌కు చెందిన లాకర్‌ను తెరవగా అందులో ఏకే%–%47 రైఫిల్ లభించింది. మరింతగా విచారించగా ముజామిల్ ఘనీ షకీల్ అనే మరోవైద్యుడు సైతం ఈ ఉగ్రకుట్రలో భాగస్వామి అని తేలింది. తర్వాత అతడినీ అరెస్ట్‌చేశారు. షకీల్ ఇచ్చిన సమాచారంతో హరియాణాలోని ఫరీదాబాద్‌లో మూడేళ్లుగా అద్దె కడుతున్న ఒక లాడ్జ్‌లోని గదిలో పోలీసు బృందం ముమ్మర తనిఖీలుచేసి 8 పెద్ద, 4 చిన్న సూట్ కేసులు, ఒక బకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిల్లో ఏకంగా 2,563 కేజీల ఐఈడీ పేలుడుపదార్థాలున్నాయి. దీనిని అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్‌గా భావిస్తున్నారు. వాస్తవానికి షకీల్ కశ్మీర్‌లోని పుల్వామాలోని కోలీవాసి. ప్రస్తుతం ఇతను హరియాణాలోని ఆల్%–%ఫలాహ్ మెడికల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో సీనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్నాడు.

**ఢిల్లీలో మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే మా లక్ష్యం**

ఢిల్లీ%–%జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్) లో మత కల్లోలాలు, విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా దాడులతో తెగబడాలని పాకిస్తాన్, కశ్మీర్‌లోని హ్యాండ్లర్‌ల నుంచి ఆదేశాలు వచ్చాయని అరెస్టయిన షకీల్, ఆదిల్ విచారణలో బయటపెట్టారు. అయితే ఏఏ లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారో వాళ్లకు ఇంకా ఆదేశాలు రాలేదు. " ఢిల్లీ%–%ఎన్‌సీఆర్ ప్రాంతంలో వైద్యులను ఉగ్రకోణంలో ఎవరూ అనుమానించబోరు. అందుకే మమ్మల్నే ఈ పనికి ఎంచుకున్నారు. లక్ష్యాలను నిర్దేశించేదాకా వేచి ఉండాలని మాకు ఆదేశాలు అందాయి. ఈ ఉగ్రమాడ్యూల్‌కు పథకరచన పాకిస్తాన్‌లో జరిగింది. ఆదేశాలు మాత్రం కశ్మీర్ హ్యాండ్లర్‌ల నుంచే వస్తాయి. మేం గతంలో కశ్మీర్‌లో డాక్టర్‌లుగా పనిచేసిన కాలంలో 2018%–%2021 భద్రతా బలగాలతో పోరాడి గాయపడిన ఉగ్రవాదులకు చికిత్స చేశాం"అని షకీల్, ఆదిల్ పోలీసు విచారణలో వెల్లడించారు.

# ఎవరి ధీమా వారిదే

-మొదటిపేజీ తరువాయి

ఓటర్ల స్పందనను బట్టి ఉప ఎన్నికలో తమ పార్టీ జెండానే ఎగరడం ఖాయమంటూ అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల్లో ఎలా గెలుస్తామన్న దానిపై అంచనాలూ వేసుకుంటున్నాయి. బీజేపీ సైతం గట్టి పోటీ ఇస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. కాగా, రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లిట్మస్ టెస్టుగా మారింది. కంటోన్మెంట్ మినహా హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం లేకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. డివిజన్‌కు ఇద్దరు చొప్పున మంత్రులను ఇన్‌చార్జులుగా నియమించడమే కాకుండా.. పార్టీ యంత్రాంగం మొత్తాన్నీ వారంరోజులుగా నియోజకవర్గంలోనే మోహరించారు. అన్ని డివిజన్లనూ చుట్టేస్తూ స్వయగా రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రచారం చేశారు. మంత్రులూ తమకు కేటాయించిన డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

**కాంగ్రెసకు సిటింగ్ సీటు కాకపోయినా..**

వాస్తవానికి జూబ్లీహిల్స్ సీటు.. కాంగ్రెస్ పార్టీకి సిటింగ్ సీటు కాదు. వరుసగా 2014, 2018, 2023 ఎన్నికల్లో కాంగ్రెసకు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం దక్కలేదు. కానీ, హైదరాబాద్‌లో పార్టీ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు, ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల వైఖరి ఉందని చాటుకునేందుకు ఈ ఎన్నికను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. శక్తియుక్తులన్నీ కేంద్రీకరించి పని చేసింది. నియోజకవర్గంలోని మైనారిటీ ఓటర్లను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి కూడా ఇచ్చారు. అలాగే ఎంఐఎం మద్దతునూ కూడగట్టారు. గతంలో ఈ నియోజకవర్గంలోని ముస్లింలలో అత్యధికులు బీఆర్‌ఎసకు మద్దతుగా ఉండేవారని, కానీ.. లోక్‌సభ ఎన్నికల నాటికి వారిలో ఎక్కువ మంది కాంగ్రెసకు మద్దతు పలికారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ గెలిచినా.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికే మెజారిటీ వచ్చిందని గుర్తు చేస్తున్నాయి. ఇక తమ అభ్యర్థి నవీన్‌యాదవ్ బీసీ, విద్యాధికుడు కావడం, బీసీ సంఘాలు పూర్తి మద్దతు ఇవ్వడంతో బీసీల్లోని మెజారిటీ ఓటర్లు ఆయన వైపే మొగ్గు చూపుతున్నారని అంటున్నారు.

**భారీ మెజారిటీపై హస్తం పార్టీ అంచనా**

క్రిస్టియన్ మైనారిటీలు, ఎస్సీ వర్గాలు కూడా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సెటిలర్లు సైతం కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా ఉన్నారని అంచనా వేస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి చేసుకోవచ్చునన్న ప్రచారాన్ని పార్టీ విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లింది. సాధారణంగా తటస్థ ఓటర్లు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతుంటారని, గతంలో పాలేరు, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనమని కాంగ్రెస్ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. అలాగే మజ్లిసతోపాటు సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పార్టీల మద్దతూ తమకు కలిసివస్తుందని చెబుతున్నాయి. ఈసారి ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని పెట్టి.. ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఓటింగ్ శాతం పెరిగితే తమ అభ్యర్థి మెజారిటీ కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి. ఏది ఏమైనా ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని, అన్ని సమీకరణలూ కుదిరితే భారీ మెజారిటీ కూడా రావచ్చని ఆ పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**పట్టు నిలుపుకొనేందుకు బీఆర్‌ఎస్ పోరాటం..**

సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాక హైదరాబాద్ జిల్లాలో పట్టు నిలుపుకొనేందుకు ఈ ఉప ఎన్నికను బీఆర్‌ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ సతీమణినే అభ్యర్థిగా నిలిపి.. సెంటిమెంట్ అస్త్రాన్ని సంధించింది. పార్టీ యంత్రాంగం మొత్తాన్ని మోహరించడంతోపాటు కేటీఆర్, హరీశ్‌రావు విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రచారం మధ్యలో హరీశ్‌రావు తండ్రి చనిపోవడంతో ఆయన ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను రౌడీషీటర్‌గా ప్రచారం చేస్తూ.. కట్టడి చేసే ప్రయత్నం బీఆర్‌ఎస్ నేతలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్, హరీశ్ ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలు తమ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ వర్గాలు అంటున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించే లక్ష్యంతో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని, ఈ ఉప ఎన్నికలో వారు తిరిగి బీఆర్‌ఎసకే మద్దతుగా ఉంటారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా పట్ల బస్తీల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా వారు తమ నిరసన వ్యక్తం చేస్తారని చెబుతున్నారు. అయితే గోపీనాథ్ కుటుంబంలో చెలరేగిన వివాదాన్ని ప్రజలు ఎలా తీసుకుంటారన్న ఆందోళన బీఆర్‌ఎస్ నేతల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే పార్టీ అభ్యర్థికి మద్దతుగా కేసీఆర్ ప్రచారం చేయకపోయినా.. ప్రకటన కూడా చేయకపోవడం, ఈ అంశాన్ని రేవంత్ లేవనెత్తడం బీఆర్‌ఎసకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు.

**బలం పెంచుకునే దిశగా బీజేపీ!**

ఉప ఎన్నికలో బీజేపీ తన బలం పెంచుకుని గట్టి పోటీ ఇస్తుందన్న ఆశాభావాన్ని ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ పార్టీ జాతీయ నాయకులను దించకుండా రాష్ట్ర నాయకుల ప్రచారంపైనే ఆధారపడింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులువిస్తృతంగా ప్రచారం చేశారు. కిషన్‌రెడ్డి.. ప్రచార భారం మొత్తం తనపైనే వేసుకుని నడిపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన మార్కు ప్రచారంతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. బీజేపీకి డిపాజిట్ కూడా దక్కదన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరుల్లో పట్టుదల పెరిగిందని, ఎవరూ ఊహించని స్థాయిలో తమకు ఓటింగ్ పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. తమ అభ్యర్థి గట్టి పోటీ ఇస్తారని అంచనా వేస్తున్నారు.

# కేరళ ఎన్‌బీఎఫ్‌సీలా మజాకా..

ఒక్కో కుటుంబంలో ఎంత బంగారం ఉంటుంది. సామాన్యుల దగ్గరైతే తులాల్లో ఉంటుంది. సంపన్నులైతే కిలోల్లో. మరి మన కేరళలోని నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) వద్ద ఉన్న పసిడి ఎంతో తెలుసా? జస్ట్ 381 టన్నులు. ఈ కంపెనీలన్నీ ఒక దేశమైతే.. నిల్వల పరంగా ఈ దేశం ప్రపంచంలో 16వ స్థానంలో ఉండేదంటే ఆశ్చర్యంవేయక మానదు. అనేక యూరోపియన్ దేశాల కంటే ఈ నిల్వలు అధికంగా ఉండడం విశేషం.



విదేశీ మారక ద్రవ్య ఆస్తులలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వంటి కేంద్ర బ్యాంకులు బంగారాన్ని టన్నుల కొద్దీ కొనుగోలు చేసి అట్టిపెట్టుకుంటాయి.

అయితే కేంద్ర బ్యాంకులు కలిగి ఉన్న పసిడి నిల్వల పరిమాణంలో అంతర్జాతీయంగా భారత్ 7వ స్థానంలో ఉంది. 2025 సెప్టెంబర్ నాటికి ఆర్‌బీఐ వద్ద 880.18 టన్నుల పుత్తడి ఉంది. కేరళకు చెందిన నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల వద్ద కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం ఏకంగా 381 టన్నులకు చేరుకుంది. అంటే ఆర్‌బీఐ వద్ద పోగైన పసిడిలో 43.28% అన్నమాట. ప్రపంచంలో బంగారం వినియోగంలో అతిపెద్ద కస్టమర్‌గా భారత్ నిలిచింది. భారతీయుల వద్ద 25,000 టన్నుల పైచిలుకు పసిడి ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఇక దేశీయ రుణ మార్కెట్‌లో 2,950%-%3,350 టన్నుల పుత్తడి పూచీకత్తుగా ఖజానాలలో దాచినట్టు అంచనా.

**వెనుకంజలో పెద్ద దేశాలు**

కేరళకు చెందిన నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్షియర్లు ఒక దేశమైతే.. పోర్చుగల్‌తో అమీతుమీ తేల్చుకునే స్థాయిలో పోటీపడేది. 382.66 టన్నులతో పోర్చుగల్ 15వ స్థానంలో ఉంది. అంతేకాదు అనేక యూరోపియన్ దేశాల అధికారిక నిల్వలను కేరళ ఎన్‌బీఎఫ్‌సీలు మించిపోవడం విశేషం. ఈ గోల్డ్ లోన్ కంపెనీల వారీగా చూస్తే ముత్తూట్ ఫైనాన్స్ 208 టన్నుల నిల్వలతో అప్రతిహతంగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. కేరళ స్టేట్ ఫైనాన్షియల్ ఎంటర్‌ప్రైజెస్ (కేఎస్‌ఎఫ్‌ఈ) 67.22 టన్నులు, మణప్పురం ఫైనాన్స్ 56.4, ముత్తూట్ ఫిన్‌కార్ప్ 43.69, ఇండెల్ మనీ వద్ద సుమారు 6 టన్నుల పుత్తడి ఉంది. ఈ సంస్థల వద్ద ఉన్న మొత్తం నిల్వలు 381 టన్నులు దాటిపోయాయి. అయితే యూకే 310.29, స్పెయిన్ 281.58, ఆస్ట్రియా వద్ద 279.99 టన్నులు ఉంది. బ్రెజిల్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సైతం కేరళ ఎన్‌బీఎఫ్‌సీల కంటే వెనుకంజలోనే ఉన్నాయి.

బంగారం పొదుపు సాధనమేకాదు హెూదాకు చిహ్నం. అవసరానికి ఆదుకునే ఆపన్నహస్తం. అందుకే భారత్‌లో బంగారు రుణాల వ్యాపారం దశాబ్దాలుగా ఆర్థికంగా శక్తివంతంగా మారింది. తృతీయ, ఆ తర్వాతి స్థాయి నగరాలు, చిన్నపట్టణాలు, పల్లెల్లో బంగారు రుణాలే తక్షణ అవసరాలకు మొదటి ప్రాధాన్యత. వ్యాపారం, పిల్లల చదువుకయ్యే ఫీజులు, ఇంటి అవసరాలు, అత్యవసరాలు.. కారణం ఏదైనా తొలుత గుర్తొచ్చేది ఇంట్లో ఉన్న బంగారమే. 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.1.24 లక్షలు దాటింది.

పుత్తడి ఈ స్థాయిలో ప్రియం కావడంతో బంగారం మరింత ఆకర్షణీయంగా మారింది. గ్రాముకు రూపాయి లభ్యత పెరిగింది. ప్రజలు తమ ఆభరణాలను తాకట్టు పెడుతుండటంతో మార్కెట్లోకి మరింత బంగారం వస్తోంది. ద్రవ్య కొరత రుణగ్రహీతలను బంగారం ఆధారిత క్రెడిట్ కోసం మళ్లేలా చేస్తోంది. కంపెనీలు కస్టమర్ల నుంచి ఆధార్ కార్డు తీసుకుని నిమిషాల్లో రుణం ఇస్తున్నాయి.

**అంతరాన్ని పూరిస్తున్నాయి..**

బంగారం ధరల పెరుగుదల భారత మార్కెట్‌కు.. ప్రధానంగా తక్కువ ఆదాయ వర్గాలకు వరంగా మారింది. అన్‌సెక్యూర్డ్ లోన్స్‌పై పరిమితుల కారణంగా బ్యాంకుల నుంచి అప్పు దొరకడం అంత సులభం కాదు. కానీ బంగారు రుణాలు ఆ అంతరాన్ని పూరిస్తున్నాయి. భారత్‌లోని బంగారు రుణాల్లో వ్యవస్థీకృత సంస్థల వాటా 37%. మిగిలిన 63% వాటాను చిన్న ఫైనాన్షియర్లు, స్థానిక వడ్డీ వ్యాపారుల వంటి నియంత్రణ లేని అవ్యవస్థీకృత రంగం కైవసం చేసుకుంది. అయితే రుణం తిరిగి చెల్లించని పక్షంలో కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని నిర్దేశిత కాలం తర్వాత కంపెనీలు వేలం వేస్తాయి. తాకట్టు పెట్టిన దాంట్లో వేలం వేసిన పసిడి వాటా గతంలో 2.5% ఉండేది. ఇప్పుడు ఇది ఒక శాతానికి వచ్చింది.

మన దేశంలో ఖజానాల్లో పూచీకత్తుగా ఉన్న బంగారం 2,9503,350 టన్నులు

కేరళ ఎన్‌బీఎఫ్‌సీల వద్ద కస్టమర్లు తాకట్టు పెట్టిన పసిడి 381 టన్నులు

భారతీయుల వద్ద ఉన్న బంగారం 25,000 టన్నులు

2025 సెప్టెంబర్ నాటికి ఆర్‌బీఐ వద్ద బంగారం నిల్వలు 880.18 టన్నులు

కేంద్ర బ్యాంకుల వద్ద ఉన్న పసిడిలోఅంతర్జాతీయంగా భారత్ స్థానం

## రోగాలను ముందే పసిగట్టి చికిత్స!

హైదరాబాద్

భవిష్యత్తులో వచ్చే జబ్బులను ముందస్తుగా పసిగట్టి సరైన చికిత్స, అవసరమైన మందులను సూచించేందుకు కాంటినెంటల్ ఆస్పత్రి నెక్స్ట్ జనరేషన్ బయో బ్యాంక్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆస్పత్రి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గురు ఎన్‌రెడ్డి, క్రానికల్ బయో సీఈవో రోహిత్ గుప్తా బయో బ్యాంక్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురు ఎన్ రెడ్డి మాట్లాడుతూ బయో బ్యాంక్ కోసం వ్యక్తుల నుంచి నమూనాలు సేకరించి, వాటిపై పరిశోధనలు చేస్తామన్నారు. రక్తం, లాలాజలం, మలం, కణజాలం, క్యాన్సర్ కణాలను సేకరిస్తామని.. వాటి ఆధారంగా ఆర్‌ఎన్‌ఏ, డీఎన్‌ఏ, టీబీ జబ్బులపై పరిశోధనలు చేస్తామని వివరించారు. దీంతో ఏ జబ్బు వస్తుందో నిర్ధారించి ముందుందు దానికి అనుగుణంగా చికిత్స అందించడానికి అవకాశముంటుందన్నారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థల సాయంతో క్యాన్సర్, మధుమేహం, గుండె వైఫల్యం వంటి దీర్ఘకాలిక వ్యాధుల క్లినికల్ లక్షణాలను గుర్తించి అంచనా వేయొచ్చన్నారు. కొత్తగా వచ్చే జబ్బులను గుర్తించడం, చికిత్స, మందులను సూచించడమే ఈ ప్రక్రియ అని తెలిపారు. క్రానికల్ బయో (యూఎస్) సహ వ్యవస్థాపకుడు, ఆస్పత్రి డైరెక్టర్ రిషిరెడ్డి పాల్గొన్నారు.




## కవి రేడు అందెశ్రీ అస్తమయం

-మొదటిపేజీ తరువాయి

వెళ్లనవసరం లేదని చాటిచెప్పిన ఆయన... ఆకస్మికంగా ఈ లోకాన్ని వదిలివెళ్లారు. హైదరాబాద్ లాలాగూడలో నివసిస్తున్న అందెశ్రీ మరణ వార్త రాష్ట్రాన్ని విషాదంలో నింపింది. ఆయన సోమవారం ఉదయం 6.20 గంటలకు బాత్రూం బయట కింద పడి ఉండడాన్ని కుటుంబసభ్యులు గుర్తించి... వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఉదయం 7.20కి వైద్యులు పరీక్షించి తుదిశ్వాస విడిచినట్లు ధ్రువీకరించారు. ఆసుపత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. అందెశ్రీ శరీరమంతా బిగుసుకుపోయి ఉందని, గుండెపోటుతో మరణించి ఉంటారని తెలిపారు.

**అంతిమయాత్రకు ఏర్పాట్లు**

అందెశ్రీ భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం స్థానిక జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఉంచారు. సాయంత్రం 5.30 గంటలకు మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్ కిందికి చేర్చారు. అందెశ్రీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని, సంబంధిత ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని సీఎస్ రామకృష్ణారావును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీట్ జంగిల్‌గా మారిన మహానగరం నుంచి దూరంగా జరగాలనే నిర్ణయంతో అందెశ్రీ ఘట్‌కేసర్‌లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో సొంతంగా మరో ఇంటి నిర్మాణం చేపట్టారు. అది ఇంకా పూర్తికాలేదు. ఆయన కోరిక నెరవేరకుండానే శాశ్వత నిద్రలోకి చేరుకున్నారు. అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ఘట్‌కేసర్‌లోనే మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట మధ్య అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రముఖులు పాల్గొననున్నారు.

**భౌతికకాయానికి నివాళులు**

లాలాపేటలోని జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఉంచిన అందెశ్రీ భౌతికకాయాన్ని.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ నేతలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ ఈటల రాజేందర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, ఓయూ వీసీ కుమార్ మొలుగరం, ప్రొఫెసర్ హరగోపాల్, అఖిల భారత రచయితల సంఘం అధ్యక్షుడు జూకంటి జగన్నాథం, డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, సీపీఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమ, ఎం.హనుమేష్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఎల్ పద్మ, పలువురు కవులు, కళాకారులు, ఉద్యమకారులు, అభిమానులు నివాళి అర్పించారు. మంగళవారం ఉదయం వరకు కళాకారులు పాటల కార్యక్రమం నిర్వహించనున్నారు.

## స్పీకర్‌పై ధిక్కార చర్యలు తీసుకోండి

-మొదటిపేజీ తరువాయి

పిటిషన్‌లో కోరారు. ఈ రెండు పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని న్యాయవాది మోహిత్ రావు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు.

**స్పీకర్ చర్య తీసుకోలేదు**

'సాధ్యమైనంత త్వరగా లేదా మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనర్హత పిటిషన్‌లో పేర్కొన్న ఎమ్మెల్యేలు విచారణను ఆలస్యం చేయడానికి యత్నిస్తే.. అటువంటి చర్యలను అనుమతించకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. విచారణను ఆలస్యం చేసేందుకు ఎమ్మెల్యేలు యత్నిస్తే తీవ్రంగా పరిగణించాలని స్పీకర్‌కు సూచించింది. కానీ.. ఈ వ్యవహారంలో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫిరాయింపు అంశంలో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలోనూ స్పీకర్ కనీసం స్పందించలేదు. ఇది ఉద్దేశపూర్వంగా చేస్తున్న తాత్సారమే'అని మోహిత్ రావు వివరించారు.

**సుప్రీంకోర్టేమీ బంద్ కాదు కదా?**

సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ నెల 24న పదవీ విరమణ చేస్తున్నందున అప్పటి వరకు ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశం విచారణకు రాకుండా ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తున్నారని మోహిత్ రావు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. 'నేను సీజేఐగా రిటైరైతే ఏమిటి? నవంబర్ 24 తర్వాత సుప్రీంకోర్టు ఏమీ బంద్ కాదు కదా?'అని వ్యాఖ్యానిస్తూ అత్యవసర విచారణకు నిరాకరించారు. తదుపరి వచ్చేవారు ఈ రెండు పిటిషన్లపై విచారణ చేపడతారని స్పష్టం చేశారు. అయితే, తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై విచారణ జరిపేందుకు మరో 8 వారాల సమయం ఇవ్వాలని సుప్రీంకోర్టును స్పీకర్ కార్యాలయం కోరిన విషయం తెలిసిందే.

**సమయం సరిపోలేదు..**

'నలుగురు ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మరో నలుగురికి సంబంధించిన విచారణ చివరి దశకు చేరింది. మరో ఇద్దరి విచారణ ప్రారంభమైంది. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ అధికారాలు, రోజువారీ కార్యక్రమాలు, అంతర్జాతీయ సదస్సులు, విదేశీ పర్యటనలు వంటి కార్యక్రమాల్లో స్పీకర్ బిజీగా ఉండటంతో సుప్రీంకోర్టు విధించిన గడువులోగా విచారించడం సాధ్యంకాలేదు. శాసన సభ్యులు సైతం అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అకాల వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు తదితర కారణాలతో నియోజకవర్గాల్లోనే ఉండాల్సి వస్తోంది. అందువల్ల సమయం సరిపోలేదు'అని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టులో అక్టోబర్ 31న మిస్‌లీనియస్ అప్లికేషన్ (ఎంఏ) దాఖలు చేసింది. దీనిపై ఈ నెల 14న విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపైనా అదేరోజు విచారణ జరిగే అవకాశం ఉంది.

## నిఘా నీడలో జూబ్లీహిల్స్

హైదరాబాద్

రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. నియోజకవర్గంలో 4,01,635 ఓటర్లు ఉండగా.. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్ కోసం 139 ప్రాంతాల్లో 407 కేంద్రాలు ఏర్పాటు చేశారు. సగటున ఒక్కో పోలింగ్ కేంద్రంలో 986 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. మొత్తం 2060 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, 2వేల మంది పోలీసులు బందోబస్తు బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. 67 ప్రాంతాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన దృష్ట్యా.. ఎనిమిది కంపెనీల కేంద్ర బలగాలతో బందోబస్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా డ్రోన్ల ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించనున్నామని తెలిపారు. అదే సమయంలో ప్రైవేటు వ్యక్తులు డ్రోన్లను వినియోగించేందుకు అనుమతి లేదన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పర్యవేక్షించనున్నారు. సోమవారం సాయంత్రం కోట్ల విజయభాస్కర్ రెడ్డి మొదటి పటాలం మైదానంలో డ్రోన్ కెమెరాల ద్వారా పోలింగ్ కేంద్రాల నిర్వహణ, పరిశీలనను ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి, ఆర్‌వీ కర్ణన్ ప్రారంభించారు. మొత్తంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గమంతా నిఘా నీడలో ఉండనుంది.

**800 సీసీ కెమెరాలతో**

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మొబైల్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు. ఈవీఎంలు మొరాయించినా, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు ఈసీఐఎల్‌కు చెందిన 40 మంది ఇంజనీర్లు అందుబాటులో ఉంటారు. శాంతి భద్రతల వంటి సమస్యలు తలెత్తితే డయల్ 100, 1950కు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

# ఓటీటీలో రూ.100 కోట్ల సినిమా.. ఈ వారంలోనే డ్యూడ్ స్ట్రీమింగ్



దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు ఓటీటీ డేట్ ఇచ్చేశాయి. కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' నవంబర్ 15న ఆహాలో రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించారు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' మూవీ నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక దీపావళి రేసులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'డ్యూడ్' సినిమా ఓటీటీ డేట్ మాత్రం అనౌన్స్ చేయకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచారు. ఈ వారమే ఓటీటీలో ఈ సస్పెన్స్‌కు తెర దించుతూ ఎట్టకేలకు డ్యూడ్ ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందంటూ ఎక్స్ వేదికగా పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో డ్యూడ్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. డ్యూడ్ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రలు పోషించారు. శరత్‌కుమార్ కీలక పాత్రలో నటించగా కీర్తి శ్వరన్ దర్శకుడిగా పరిచయమయ్యాడు. మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాగా ఈజీగా రూ.100 కోట్లు రాబట్టింది. డ్యూడ్ కథేంటంటే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద (నేహా శెట్టి)ని ప్రేమిస్తాడు. కానీ మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. గగన్‌ను అతడి మేనమామ (శరత్ కుమార్) కూతురు కుందన (మమిత బైజు) ప్రేమిస్తుంది. కానీ, ఆమె పెళ్లి ప్రపోజల్‌ను గగన్ రిజెక్ట్ చేస్తాడు. కొంతకాలానికి ఆమెనే పెళ్లాడాలనుకున్న టైమ్‌కు కుందన పార్థు (హృదయ్)తో ప్రేమలో ఉంటుంది. అయినప్పటికీ గగన్-కుందనకే పెళ్లి జరుగుతుంది. వీళ్ల పెళ్లికి కారణమేంటి? తర్వాత కలిసున్నారా? లేదా? అనేది ఓటీటీలో చూసేయండి..



## రవితేజ కొత్త మూవీ సంక్రాంతికి రిలీజ్

గత కొన్నేళ్లుగా హీరో రవితేజ సినిమాలైతే చేస్తున్నాడు గానీ హిట్ అనేది లేకుండా పోయింది. వారం పదిరోజుల క్రితం 'మాస్ జాతర' అంటూ వచ్చాడు. యధావిధిగా ఇది కూడా ఫ్లాప్ అయింది. ఇప్పుడు మరో కొత్త మూవీని సిద్ధం చేశాడు. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల.. రవితేజ కొత్త చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ చూస్తుంటే కామెడీగా బాగానే ఉంది. రామసత్యనారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. భీమ్స్ సంగీతమందించాడు. వచ్చే సంక్రాంతికి మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్ చూస్తుంటే ఈసారి రవితేజ హిట్ కొడతాడేమో అనిపిస్తుంది.

## క్రిస్మస్‌కి థియేటర్లలోకి 'దండోరా'



కలర్ ఫోటో, బెదురులంక 2012 సినిమాలని నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ క్రమంలోనే విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న మూవీ థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలు ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని 'దండోరా' సినిమా తీశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూ దీన్ని తెరకెక్కించారు. శివాజీతో పాటు నవదీప్, బిందు మాధవి తదితరులు నటించారు. బిందుమాధవి ఇందులో వేశ్య పాత్రలో కనిపించనుంది.



## నవంబర్ మూడో వారం "ది రాజా సాబ్" రిలీజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10%-%14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.



## రొమాంటిక్‌గా శర్వానంద్ బైకర్ లుక్.. లాంచ్ టైం ఫిక్స్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్ శర్వా36 ప్రాజెక్టుగా వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.